


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 23 జనవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 93
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


Happy Birthday
NARA
LOKESH
Anna

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ సప్తమి ఉ.7.48, భరణి మ.2.20 వ్యర్జ్యం రా.2.01 నుంచి మ.3.35
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.49 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.38 నుంచి 1.24 వరకు



# ప్రకృతి సాగు చేద్దాం... భూమిని బాగు చేద్దాం



- సేంద్రీయ సాగుతో ప్రజారోగ్యం - పర్యావరణానికి మేలు
- ప్రపంచానికి నమూనాగా ఏపీలో ప్రకృతి వ్యవసాయం చేపడుతున్నాం
- గ్లోబల్ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రకృతి సేద్యంతో ఉత్పత్తులు
- ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి సాధ్యమే
- ప్రకృతి సేద్యం-ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తిపై ప్రపంచ ఆర్థిక సదస్సులో రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు

దావోస్ : ప్రకృతి సాగు చేయాలని... భూమిని బాగు చేసేలా వ్యవసాయం, ఆహార ఉత్పత్తులను పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తులపై హైలెవల్ మీటింగ్... అలాగే రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీలో ప్రకృతి సేద్యానికి తీసుకుంటోన్న చర్యలను వివరించారు. అలాగే గ్లోబల్ మార్కెట్లో నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్ కు ఉన్న డిమాండుకు తగ్గట్టు రాష్ట్రం ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు.'ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రకృతి ఆధారిత వ్యవసాయం చేసేందుకు పూర్తి స్థాయి సన్నద్ధంగా ఉంది. ప్రకృతి సేద్యం అనేది కేవలం ఒక వ్యవసాయ పద్ధతి మాత్రమే కాదు. వాతావరణ మార్పులను ఎదుర్కొనే ఒక శక్తివంతమైన ఆయుధం.'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 18 లక్షల మంది :** రాష్ట్రంలో ఇప్పటికే 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ఎటువంటి ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రకృతి సేద్యానికి సంబంధించి ప్రపంచానికే ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు.'ఎరువుల వినియోగం.. రసాయనాల వినియోగంతో చేసే వ్యవసాయంతో పోలిస్తే, ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. రైతులకు మొదటి సంవత్సరం నుంచే అధిక నికర ఆదాయం లభిస్తోంది... రైతులు బలోపేతం కావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది.'అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. పర్యావరణానికి మేలు చేసేలా 'ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమిలో కార్బన్ నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. అలాగే పర్యావరణానికి మేలు జరుగుతుంది. అలాగే నీటి వినియోగం తగ్గడంతో పాటు... బయోడైవర్సిటీ పెరిగేలా చూసుకోవచ్చు. అలాగే భూసారం తగ్గకుండా... భూమిని మరింత బలంగా... పోషకాలు ఉండేలా చేసుకోవచ్చు. ఫార్మర్ టు ఫార్మర్ అనే పద్ధతిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.'అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.'ఇక ప్రకృతి సేద్యంలో అనుభ వజ్ఞులైన రైతులు ఇతర రైతులకు శిక్షణ ఇచ్చేలా వ్యవస్థను రూపొందించాం. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోవడానికి వీలుగా సరైన మార్కెటింగ్ వ్యవస్థను, సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది.'అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

## సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్ - 2026

# ఘన ప్రారంభం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలోని సైన్స్ సిటీ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్--2026 పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, స్కూల్ స్థాయి విద్యార్థి బృందాలు పాల్గొంటున్నాయి. విద్యార్థులు స్వయంగా చిన్న రాకెట్లను రూపకల్పన చేసి తయారు చేసి ప్రయోగించడం ద్వారా రాకెట్ డిజైన్, ప్రొపల్షన్, ఏరోడైనమిక్స్, ఫ్లైట్ స్టెబిలిటీ వంటి అంశాలపై ప్రాయోగిక అవగాహన పొందుతున్నారు. కాలేజీ విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, స్కూల్? విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. రాకెట్? ఎత్తు, ప్రయాణ పరిధి, స్థిరత్వం, డిజైన్‌లోని వినూత్నత, భద్రతా ప్రమాణాల ఆధారంగా విజేతలను ఎంపిక చేయనున్నారు. విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికేట్లు, నగదు బహుమతులతో పాటు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనున్నారు. విద్యార్థుల్లో అంతరిక్ష సాంకేతికతపై ఆసక్తి పెంపొందించడం, పరిశోధన వైపు దృష్టి మళ్లించడం, భవిష్యత్‌లో రాకెట్రీ, ఉపగ్రహ సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడమే ఈ చాలెంజ్ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

# టాక్స్ బేస్‌ను అధికారులు పెంచాలి

- ఆటో అప్రూవల్ (14ఏ) దుర్వినియోగం కానివ్వద్దు
- 90 శాతం రిటర్న్ ఫైలింగ్‌ను 100 శాతానికి చేర్చండి
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వ్యాపారస్తులపట్ల స్నేహ భావంతో వ్యవహరిస్తూ రాష్ట్రంలో పన్నుల రాబడిని పెంచి రాష్ట్ర పురోభివృద్ధికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనాఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తాడేపల్లిలోని వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం రేంజ్ ఆఫీసర్లు (ఆర్వోలు), జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లతో మంత్రి పయ్యావుల కేశవ్ రెవెన్యూ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్?కు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక మరియు వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు నిర్దేశించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన సంస్కరణలు రాజకీయంగా సరైనవే కాక ప్రజలకు, వ్యాపారులకు అనుకూలమైనవని తెలిపారు. డిసెంబర్ నాటికి నిర్దేశించుకున్న వాణిజ్య పన్నుల వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయాలని గుర్తుచేశారు. ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో పన్ను వసూళ్ల వృద్ధి రేటు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని గణాంకాలతో సహా వివరించారు. రాష్ట్ర పాలన సజావుగా సాగేందుకు రాబోయే మూడు నెలల్లో అవసరమైన నిధుల సమీకరణలో వాణిజ్య పన్నుల శాఖ పాత్ర కీలకమని మంత్రి స్పష్టం చేశారు. సంస్కరణల పేరుతో అధికారులు బాధ్యతల నుంచి రిలాక్స్ కావద్దని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని గమనిస్తున్నారని తెలిపారు. ఎక్సైజ్ శాఖ పనితీరును స్ఫూర్తిగా తీసుకుని, వాణిజ్య పన్నుల శాఖ కూడా పన్ను పరిధి పెంచి లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్యాక్స్ బేస్ పరంగా చూస్తే వృద్ధి చాలా స్వల్పంగా ఉందని, పన్ను సంస్కరణలకన్నా అధికారుల పనితీరు, సామర్థ్యమే ట్యాక్స్ బేస్ పెరుగుదలకు కీలకమని అన్నారు. పొరుగు రాష్ట్రాలతో వాణిజ్య పన్నుల శాఖ పనితీరును పోల్చి విశ్లేషించాలని సూచించారు. ఆటో అప్రూవల్ (14ఏ) సౌకర్యాన్ని తప్పుడు మార్గాల్లో ఎవరైనా ఉపయోగిస్తున్నారా అనే విషయాన్ని నిశితంగా అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ప్రస్తుతం 90 శాతం రిటర్న్ ఫైలింగ్ జరుగుతోందని, అధికారుల కృషితో దీన్ని 100 శాతానికి తీసుకెళ్లేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. నిర్దేశిత గడువు లోగా ఆడిట్ కేసులకు పరిష్కారం చూపాలని, క్షేత్రస్థాయి అధికారులు అంకితభావంతో పనిచేసి పన్ను ఎగవేతను అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. నివేదికల ఆధారంగా పనిచేస్తూనే, డీలర్ల పట్ల సానుకూల దృక్పథంతో, మానవీయ కోణంలో (ఎబఝఅ ఞశీబఎష్ట్ర) వ్యవహరించాలని మంత్రి సూచించారు. పనితీరును మెరుగుపరుచుకునేందుకు ప్రతి అధికారి డైలీ లేదా వీక్లీ డైరీ నిర్వహించాలని సూచించారు. శాఖలో కొత్త పోస్టుల సృష్టి ద్వారా పదోన్నతులు లభిస్తాయని, ఇది శాఖ చరిత్రలోనే ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. పని ఒత్తిడి పేరుతో బాధ్యతల నుంచి తప్పుకోవడం సరికాదని, తమ పనిని ఆస్వాదించని వారే ఒత్తిడిని సాకుగా చూపుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వ ఇమేజ్ పెంచుతున్న సమయంలో, వాణిజ్య పన్నుల శాఖ కూడా ఆయనకు అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో, ముఖ్యంగా ఈ త్రైమాసికంలో అద్భుతమైన ఫలితాలు సాధించి పాత రికార్డులను తిరగరాయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు అవార్డులు, మెడల్స్ అందుకుంటే తాను ఎంతో సంతోషిస్తానని మంత్రి పయ్యావుల కేశవ్ తెలియజేశారు. ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి పియూష్ కుమార్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో జరిగిన ఇన్వెస్టర్ల సదస్సు ద్వారా గూగుల్ సంస్థ వంటి పెద్ద సంస్థల నుంచి పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంలో భాగంగా రాబోయే ఐదేళ్లలో రూ. 40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆశిస్తున్నామని, పరిశ్రమల రంగంలో ఇప్పటికే రూ. 16 లక్షల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 29 శాతానికి పైగా రెవెన్యూ వృద్ధి సాధించడమే లక్ష్యమని తెలిపారు. జీఎస్టీ--2.0 ద్వారా సాంకేతికతను వినియోగించి రియల్ టైం మానిటరింగ్ చేస్తున్నామని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఐటి ద్వారా పన్ను వసూళ్లు, డేటా విశ్లేషణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. వ్యాపారులకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ స్మార్ట్ గా పని చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు. ఎ మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ద్వారా పన్ను చెల్లింపుదారుల సందేహాలను నివృత్తి చేయడంలో రాష్ట్రం ముందుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నెక్ట్స్ జనరేషన్ పోర్టల్స్ వంటి ఆధునిక సాంకేతికతతో పన్ను ఎగవేతలను అరికడుతున్నామని, పారదర్శకత పెరిగి అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ-వే బిల్లుల సంఖ్యలో గతేడాదితో పోలిస్తే 9.5 లక్షల పెరుగుదల ఉండటం రాష్ట్రంలో వ్యాపార కార్యకలాపాలు పుంజుకుంటున్నాయనేందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మార్చి నాటికి ఆదాయ వృద్ధిని 10 శాతానికి తీసుకెళ్లాలని అధికారులకు ప్రధాన కమిషనర్ బాబు. ఎ సూచించారు. వర్క్ షాపులో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ (లీగల్) డి. రమేష్, సెక్రటరీ టూ సిసిఎస్టి రవిశంకర్, స్పెషల్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ ఎన్. సౌమ్య పాల్గొన్నారు.

## రూ. 30 వేల కోట్ల

# భారాన్ని ప్రజలపై వేసిన జగన్



అమరావతి: క్రెడిట్ చోరీ అంటూ జగన్ చేస్తున్న విమర్శలను రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తిప్పికొట్టారు. ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ ను చోరీ చేసిన జగన్ రెడ్డి... క్రెడిట్? చోరీ గురించి మాట్లాడితే ప్రజలు నువ్వుతున్నారని విమర్శించారు. క్యారెక్టర్ లేని జగన్ రెడ్డి.. క్రెడిట్ గురించి మాట్లాడు తున్నారా? అని మండిపడ్డారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంతో పాటు విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే అన్నారు. ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పాటు.. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్?కు క్రెడిట్ ఇవ్వాలా అని మంత్రి గొట్టిపాటి ప్రశ్నించారు. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మొహం పెట్టుకుని.. జగన్ ఉండి ఉంటే.. అని మాట్లాడుతున్నావంటూ మండిపడ్డారు. నిజంగా జగన్ ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో మంత్రి గొట్టిపాటి విమర్శలు గుప్పించారు.

# పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి

- రాష్ట్రాల ప్రగతి ప్రణాళికలపై తెలంగాణ సీఎం, ఏపీ మంత్రి చర్చలు
- విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి స్నేహపూర్వక సంభాషణ
- తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పరిశీలించాలని లోకేష్‌ని కోరిన సీఎం రేవంత్



దావోస్ః – దావోస్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏపీ విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. దావోస్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా సీఎంను మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపిక?ను అందజేశారు. మంత్రి లోకేష్ ను సీఎం సత్కరించారు. ఏపీ విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి మంత్రి లోకేష్ వివరించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం తీసుకుంటున్న చర్యలు, వస్తున్న ఫలితాలపై చర్చ సాగింది. తెలంగాణలో సాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సీఎం తెలియజేశారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో ఐటీఐలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని, స్కిల్ క్యాంపస్ లుగా తీర్చిదిద్దిన ఐటీఐలను సందర్శించాలని సీఎం కోరారు. కోట్లాది మంది దర్శించుకునే ములుగు జిల్లాలో వనదేవతల సన్నిధి మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానం ఆధునీకరణ పనులు వందల కోట్లతో చేపట్టామని వివరించారు. దశాబ్దాలుగా ఏ ఒక్క ప్రభుత్వం చూపని చొరవ ఇదని, రహదారులు, మౌలిక సదుపాయాలన్నీ కల్పించామని, వనదేవతలను దర్శించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ ని ఆహ్వానించారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చెప్పారు. పెట్టుబడుల సాధనలో పోటీపడి దేశానికే తెలుగురాష్ట్రాలు ఆదర్శంగా నిలవనున్నాయని సీఎం, మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరావతి సచివాలయంలో

# హోం శాఖ బడ్జెట్‌పై సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి సచివాలయంలో హోం శాఖ వార్షిక బడ్జెట్?పై హోం మంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీసు వ్యవస్థను ఆధునీకరించడమే లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల రాకను వేగవంతం చేయాలని, నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అనిత అధికారులను ఆదేశించారు.పోలీస్ శాఖలో టెక్నికల్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ˜ూౌ మరియు ఇతర విభాగాల అవసరాలపై కూడా చర్చించారు. పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగుపరచేందుకు అవసరమైన వనరులు, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్?లో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ ఉన్నతాధికారులు మధుసూధన్ రెడ్డి, ఐజీ రవిప్రకాష్, స్పెషల్ సెక్రటరీ విజయకుమార్, ఈగల్ విభాగం డైరెక్టర్ ఐజీ రవికృష్ణ, ఐజీ రాజకుమారి, సత్యయేసుబాబు పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ పారిశ్రామికాభివృద్ధే లక్ష్యం

- ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యువతకు ఉపాధి భరోసా
- 2025 - 26లో లక్ష్యానికి మించి యూనిట్ల ఏర్పాటు
- రూ.127.17 కోట్ల సబ్సిడీ అందజేత
- 3,744 యూనిట్ల స్థాపనతో 41,184 మందికి లబ్ధి
- అర్హులైన వారందరికీ యూనిట్ల మంజూరు
- స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుపై విస్తృత ప్రచారం చేయండి
- ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులకు మంత్రి సవిత ఆదేశం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. యువతకు ఉపాధి కల్పనలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అందిస్తున్న సేవలు అద్వితీయమని కొనియాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాతో కలిసి ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులతో మంత్రి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న ఉపాధి కల్పనా వివరాలను ఆ బోర్డు సీఈవో సింహాచలం వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,060 యూనిట్ల స్థాపన లక్ష్యం కాగా, టార్గెట్ కు మించి 3,744 యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. రూ.127.17 కోట్లు సబ్సిడీ రూపంలో అందజేశామని, దీనివల్ల 41,184 మందికి ఉపాధి లభించిందని సీఈవో సింహాచలం తెలిపారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. 2029 నాటికి 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

**అర్హులందరికీ యూనిట్లు...**

ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. స్థానికంగా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వలసల నివారణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలు, డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్లో యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని, అర్హులందరికీ యూనిట్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కులు, కొవ్వొత్తులు, ఆకులతో కప్పులు, ప్లేట్ల తయారీపై కూడా శిక్షణ అందజేస్తూ యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. రూ.10 లక్షల వరకూ వ్యక్తిగత పూచీకత్తు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

**యూనిట్ల మంజూరుపై విస్తృత ప్రచ్మారం...**

మరింత యువతకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని, ఇందుకోసం గ్రామీణ స్థాయిలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా అందజేసే యూనిట్లపై విస్తృత ప్రచారం నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. నియోజక వర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలతోనూ, బోర్డు చైర్మన్, డైరెక్టర్లతోనూ సమన్వయం చేసుకుంటూ యూనిట్లను స్థాపించాలని సూచించారు. దీనివల్ల మరింత యువతకు ఉపాధి అందించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం యూనిట్లు స్థాపించిన వారితో పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో భారీ స్థాయి సమావేశం నిర్వహిద్దామన్నారు. యువతకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిపై ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డుఅధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియా, ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కె.కె.చౌదరి, డైరెక్టర్లు, సీఈవో సింహాచలం, వివిధ జిల్లాల ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చింతలపూడి పూర్తి చేస్తాం

### ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు నీరు అందిస్తాం : మంత్రి నిమ్మల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధ : చింతలపూడి ఎత్తిపోతల పథకం పై తమకు చిత్తశుద్ధి ఉందని, దీనిని పూర్తి చేయడం ద్వారా ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలకు నీరందిస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి విజయవాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. చింతలపూడి పనులను పూర్తి చేయాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ పథకానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా చంద్రబాబు చొరవతీసుకుంటున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 40శాతంకు పైగా పనులు పూర్తి చేస్తే, వైసిపి పాలనలో పూర్తిగా పనులను నిలిపేశారని విమర్శించారు. ఎన్జీటి 3నెలల్లో పర్యావరణ అనుమతులు తీసుకోవాలని సూచించినా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ పాలనా నిర్లక్ష్యం కారణంగానే చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆవేదన చెందారు. వరదల సమయంలో 90 రోజుల పాటు 53.50 టిఎంసిల నీటిని ఎత్తిపోసేలా గత టిడిపి ప్రభుత్వం ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు వివరించారు. ఇంత గొప్ప ఎత్తిపోతల పథకాన్ని జగన్ నిర్లక్ష్యం చేసి నీరుగార్చడం దారుణమన్నారు. చింతలపూడి పూర్తయితే పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల మెట్టప్రాంతాలకు సాగు, తాగు నీరు సమస్య తీరుతుందన్నారు. సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహమూర్తి, ప్రాజెక్ట్ సీఈ, ఎస్ ఈ, ఈఈ లు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com







సంపుటి 19 | సంచిక 93

శుక్రవారం | 23 జనవరి 2026 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం పంచమి రా.12.30, పూర్వాభాద్ర మ.2.00, వర్జ్యం రా.11.19 నుంచి 12.52 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.46 నుంచి 9.30 వరకు తిరిగి మ.12.25 నుంచి 1.09 వరకు

# ఝార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి
- మావోయిస్టుల ఏరివేత ముమ్మరం
- సారండా అడవుల్లో భద్రతా దళాల వేట
- 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం
- భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు



ఝార్ఖండ్‌లో సారండా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మంది మావోలు మృతి చెందినట్లుగా తెలుస్తోంది. ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టు కమాండర్ హతమైనట్లు సమాచారం. ఇంకా ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ పూర్తి అయిన తర్వాతే వివరాలను వెల్లడిస్తామని చెప్పారు. చైబాసాలోని కిరీబురు పోలీస్‌స్టేషన్ పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.

6లో



## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- 397 పాయింట్లు పెరిగి 82,307 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 132 పాయింట్ల లాభంతో 25,289 వద్ద స్థిరపడిన నిఫ్టీ
- అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో పెరిగిన సూచీలు
- పీఎస్‌యూ బ్యాంక్, మీడియా రంగాల షేర్లలో కొనుగోళ్ల జోరు

## బడ్జెట్ - 2026 కౌంట్‌డౌన్

- ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వ బడ్జెట్
- 8వ పే కమిషన్ అమలు కోసం నిధుల సర్దుబాటు
- రక్షణ రంగానికి 20 శాతం అదనపు కేటాయింపులు
- ఆదాయపు పన్ను స్లాబుల్లో మార్పులపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ





6లో

## ప్రకృతి సాగు చేద్దాం భూమిని బాగు చేద్దాం

- సేంద్రీయ సాగుతో ప్రజారోగ్యం - పర్యావరణానికి మేలు
- ప్రపంచానికి నమూనాగా ఏపీలో ప్రకృతి వ్యవసాయం చేపడుతున్నాం
- గ్లోబల్ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రకృతి సేద్యంతో ఉత్పత్తులు
- ప్రకృతి సేద్యం-ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తిపై ప్రపంచ ఆర్థిక సదస్సులో రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు

ప్రకృతి సాగు చేయాలని... భూమిని బాగు చేసేలా వ్యవసాయం, ఆహార ఉత్పత్తులను పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తులపై హైలెవల్ మీటింగ్... అలాగే రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.



2లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## భారత్‌పై పటిష్టమైన అజెండా అమలుకు సిద్ధం



6లో

- భారత్ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేసిన ఈయూ
- ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు వెల్లడి

భారత్తో ఒక సమగ్ర ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉందని యూరోపియన్ యూనియన్ తెలిపింది. ఈయూ బృందం భారత్ పర్యటన సమయంలో ఈ ఒప్పందం కుదిరే అవకాశముందని ఈయూ విదేశాంగ, భద్రతా విధానాల ప్రతినిధి కాజా కల్లాస్ తెలిపారు.

## పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి

- రాష్ట్రాల ప్రగతి ప్రణాళికలపై తెలంగాణ సీఎం, ఏపీ మంత్రి చర్చలు
- విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి స్నేహపూర్వక సంభాషణ
- తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పరిశీలించాలని లోకేష్‌ని కోరిన సీఎం రేవంత్

దావోస్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏపీ విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. దావోస్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా సీఎంను మంగళగిరి శాలు వాతో సత్కరించి, జ్ఞాపిక?ను అందజేశారు. మంత్రి లోకేష్ ను సీఎం సత్కరించారు. ఏపీ విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి మంత్రి లోకేష్ వివరించారు.



2లో

## టాక్స్ బేస్‌ను అధికారులు పెంచాలి

- ఆటో అప్రూవల్ (14ఏ) దుర్వినియోగం కానివ్వద్దు
- 90 శాతం రిటర్న్ ఫైలింగ్‌ను 100 శాతానికి చేర్చండి
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



2లో

వ్యాపారస్తులపట్ల స్నేహ భావంతో వ్యవహరిస్తూ రాష్ట్రంలో పన్నుల రాబడిని పెంచి రాష్ట్ర పురోభివృద్ధికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనాఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## అంతా ఇంతే!




దీనికి డబుల్ ఇంజిన్ పెడతారేమో సార్ !

## కర్ణాటకలోనూ 'గవర్నర్' సీన్ రిపీట్



- ప్రసంగంలో రెండు లైన్లు చదివి గహ్లోత్ వాకౌట్
- కర్ణాటకలో బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక పరిణామం
- వీబీ జీ రామ్ జీ బిల్లుకు సంబంధించిన ప్రస్తావనలపై గవర్నర్ అభ్యంతరం

వివరాలు-6లో

## గ్రామీణ పారిశ్రామికాభివృద్ధే లక్ష్యం

- ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యువతకు ఉపాధి భరోసా
- 2025 - 26లో లక్ష్యానికి మించి యూనిట్ల ఏర్పాటు
- రూ.127.17 కోట్ల సబ్సిడీ అందజేత
- 3,744 యూనిట్ల స్థాపనతో 41,184 మందికి లబ్ధి
- అర్హులైన వారందరికీ యూనిట్ల మంజూరు
- స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుపై విస్తృత ప్రచారం చేయండి
- ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులకు మంత్రి సవిత ఆదేశం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. యువతకు ఉపాధి కల్పనలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అందిస్తున్న సేవలు అద్వితీయమని కొనియాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాతో కలిసి ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులతో మంత్రి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.



2లో

## వెనక్కి తగ్గిన ట్రంప్



6లో

- ఐరోపా దేశాలపై సుంకాలు ఉండవని ప్రకటన
- గ్రీన్ లాండ్‌కు మద్దతిచ్చే ఈయూ దేశాలపై సుంకాల విషయంలో వెనక్కి తగ్గిన ట్రంప్
- ఫిబ్రవరి 1 నుంచి టారిఫ్‌లు అమలుచేస్తామన్న హెచ్చరికను ఉపసంహరించుకున్న ట్రంప్

సంపాదకీయం

suryaeditpage@gmail.com

## నేను,నా కుటుంబం,నా ఆస్తులు!

డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిలో మొదటి ఏడాదిని జనవరి 20, 2026 నాటికి పూర్తి చేసుకున్నారు. ఈ కాలంలో ఆయన పాలన కంటే తన స్వంత ఆర్థిక ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. గతంలో రియల్ ఎస్టేట్ , గోల్ఫ్ కోర్సులకే పరిమితమైన ఆయన వ్యాపార సామ్రాజ్యం, ఇప్పుడు అత్యాధునిక సాంకేతికత, క్రిప్టోకరెన్సీ, గ్లోబల్ బ్రాండింగ్ వంటి రంగాలకు విస్తరించింది. తన పదవిని అడ్డం పెట్టుకుని దేశ సంక్షేమాన్ని పక్కనబెట్టి, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడమే ధ్యేయంగా ఆయన వ్యవహరించారనే ఆరోప ణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫోర్బ్స్ అంచనా ప్రకారం, ట్రంప్ నికర విలువ ఈ ఒక్క ఏడాదిలోనే భారీగా పెరిగి దాదాపు 7.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

అమెరికా అధ్యక్షులు సాధారణంగా తమ వ్యాపారాలను ట్రస్ట్‌లకు అప్పగించి ప్రయోజనాల సంఘర్షణ లేకుండా చూసుకుంటారు, కానీ ట్రంప్ ఆ పద్ధతిని పూర్తిగా తోసిరాజన్నారు. ఆయన తన సోషల్ మీడియా సంస్థ అయిన ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్‌ను న్యూక్లియర్ ఫ్యూజన్ టెక్నాలజీ సంస్థతో విలీనం చేయడం ద్వారా తన సంపదను రెట్టింపు చేసుకున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఉండే ఇంధన రంగంలో ఇలాంటి ఒప్పందాలు చేసుకోవడం ద్వారా ఆయన తన అధికారాన్ని వ్యక్తి గత లాభం కోసం వాడుకున్నారని స్పష్టమవుతోంది.గతంలోక్రిప్టోకరెన్సీని ఒక మోసం అని విమర్శించిన ట్రంప్, ఇప్పుడు ఏకంగా తన పేరుతో సొంత డిజిటల్ కరెన్సీలను, స్టేబుల్ కాయిన్ వ్యాపారాన్ని ప్రారంభించి కోట్లాది రూపాయల ఫీజులను గడించారు.

ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ విలువ 2 బిలియన్ డాలర్లుగా ఉన్నప్పటికీ, అది 2024లో 401 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. అయినప్పటికీ 6 బిలియన్ డాలర్ల విలువైన విలీన ఒప్పందాల ద్వారా ఆయన తన ఆర్థిక బలాన్ని చాటుకున్నారు. క్రిప్టోకరెన్సీని ఒకప్పుడు మోసం అని తిట్టిన ట్రంప్, ఇప్పుడు తన పేరిట ఉన్న టోకెన్ల ద్వారా 709 మిలియన్ డాలర్లు, వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ ద్వారా 338 మిలియన్ డాలర్లు,యూఎస్డీ1 ద్వారా 235 మిలియన్ డాలర్లు ఆర్జిం చారు. కేవలం మెమెకాయిన్ల లావాదేవీల ద్వారానే ఆయన 427 మిలియన్ డాలర్ల ఫీజులను వసూలు చేశారు. విదేశీ సంబంధాల్లో కూడా తన ప్రయోజనాలకే పెద్దపీట వేస్తూ, యూఏఈ సంస్థల నుండి 2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు అందేలా చూసుకున్నారు. విదేశాంగ విధానంలో కూడా ట్రంప్ దేశ ప్రయోజనాల కంటే తన వ్యాపార సంబంధాలకే ప్రాధాన్యత ఇచ్చారు. సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ వంటి దేశాలతో భారీ బ్రాండింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా ఆయన కుటుంబం కోట్లాది డాలర్ల ఆదాయాన్ని పొందింది. ఆశ్చర్యకరంగా, ఈ వ్యాపార ఒప్పందాలు జరిగిన కొద్ది కాలానికే ఆయా దేశాలకు అమెరికా నుండి అధునాతన చిప్స్ , రక్షణ పరికరాల విక్రయానికి వైట్ హౌస్ ఆమోదం తెలపడం అనేక అనుమా నాలకు తావిస్తోంది.అమెరికా ప్రయోజనాలను గాలికి వదిలేసి, ఇతర దేశాలపై భారీ టారిఫ్‌లు విధిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన ట్రంప్, తన వ్యక్తి గత బ్రాండ్‌ను మాత్రం ప్రపంచవ్యాప్తంగా విస్తరించుకున్నారు.ఈ ఏడాది కాలంలో ట్రంప్ కుటుంబ సభ్యులు కూడా అపరిమితంగా లాభపడ్డారు. ట్రంప్ జూనియర్ నికర విలువ ఆరు రెట్లు పెరగగా, ఆయన భాగస్వామిగా ఉన్న సంస్థలకు ప్రభుత్వ కాంట్రాక్టులు దక్కడం గమనార్హం. ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ తన డాక్యు మెంటరీ కోసం అమెజాన్ స్టూడియోస్ నుండి 28 మిలియన్ డాలర్లు అందుకున్నారు. అలాగే లీ గ్రీన్ వుడ్ వెబ్‌సైట్ ద్వారా బైబిళ్ల విక్రయంతో 3 మిలియన్ డాలర్లు, వాచీల అమ్మకాల ద్వారా 2.8 మిలియన్ డాలర్లు, స్నీకర్లు మరియు ఇతర వస్తువుల ద్వారా లక్షలాది డాలర్లను ట్రంప్ ఆర్జించారు. జిమ్మీ కార్టర్ వంటి మాజీ అధ్యక్షులు తమ వ్యాపారాలను వదులుకుని పారదర్శకతను పాటిస్తే, ట్రంప్ మాత్రం అధ్యక్ష పదవినే తన వ్యాపారానికి అతిపెద్ద పెట్టుబడిగా మార్చుకున్నారు. అమెరికా ప్రయోజనాలను ప్రపంచ వేదికపై బలహీనపరుస్తూ, కేవలం తన స్వంత లాభం కోసం దేశ విధానాలను మార్చేసిన వ్యక్తిగా ట్రంప్ పాలనలో మొదటి ఏడాది చరిత్రలో నిలిచిపోతుంది.పాలనా పరంగా చూస్తే, ట్రంప్ తనను తాను ఒక నియంతలా భావిస్తూ నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే వస్తువులపై సగటు టారిఫ్ రేటును 2.5 శాతం నుండి ఏకంగా 27 శాతానికి పెంచారు. దీనివల్ల అమెరికాలోని సామాన్య ప్రజలపై ఏడాదికి దాదాపు 1,300 డాలర్ల నుండి 2,400 డాలర్ల వరకు అదనపు భారం పడింది.

ప్రపంచ వాణిజ్య నియమాలను బేఖాతరు చేస్తూ, కెనడా, మెక్సికో మరియు యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య యుద్ధానికి దిగారు. దేశాధ్యక్షుడికి ఉండే అత్యవసర అధికారాలను వాడుకుంటూ అంతర్జాతీయ ఆర్థిక అత్యవసర అధికారాల చట్టం కింద టారిఫ్‌లు విధించడం ఆయన నిరంకుశ ధోరణికి అద్దం పడుతోంది. దేశీయంగా కూడా విపక్షాలు పాలించే నగరాల్లో నేషనల్ గార్డ్ దళాలను మోహరించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కారు.డొనాల్డ్ ట్రంప్ తన రెండో పాలనలో అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కేవలం తన సంపదను పెంచుకోవడమే కాకుండా, సాధారణ అమెరికన్లపై తీవ్రమైన భారాన్ని మోపుతున్నాయి. ఆయన విధించిన టారిఫ్‌లు (దిగుమతి సుంకాలు) విదేశీ కంపెనీలు చెల్లిస్తాయని ఆయన వాదించినప్పటికీ, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

కీల్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక ప్రకారం, ఈ టారిఫ్‌ల భారాన్ని 96 శాతం వరకు అమెరికన్ వినియోగ దారులే భరిస్తున్నారు. 2025 ఏప్రిల్‌లో ఆయన సంతకం చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వు ప్రకారం దాదాపు అన్ని విదేశీ వస్తువులపై కనీసం 10 శాతం సుంకం విధించారు. కొన్ని నిర్దిష్ట దేశాలపై ఈ సుంకాలు 50 శాతం వరకు పెరిగాయి. దీని ఫలితంగా అమెరికా ఖజానాకు 2025లో సుమారు 200 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయం వచ్చినప్పటికీ, అది సామాన్యుల జేబుల నుండి పన్ను రూపంలో వెళ్ళినదేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.ట్రంప్ తన రాజ్యాంగ అధికారాన్ని వాడుకుంటూ తీసుకుంటున్న నిర్ణయాలు ఆయనను ఒక నియంతలా చిత్రీకరిస్తున్నా యి. గత ఏడాది కాలంలో ఆయన ఏకంగా 225 కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు, ఇది ఫ్రాంక్లిన్ రూజ్వెల్ట్ తర్వాత ఏ అధ్యక్షుడూ చేయని రికార్డు. ఫెడరల్ ఏజెన్సీలను నిర్వీర్యం చేయడం, పౌర సేవలను ప్రక్షాళన చేయడం మరియు స్వతంత్ర పర్యవేక్షక అధికారులను తొలగించడం ద్వారా ఆయన తన అధికారాన్ని కేంద్రీకరిం చుకున్నారు. దేశీయంగా నిరసనలను అణచివేయడానికి నీలం రంగు నగరాల్లో (డెమోక్రాట్ ప్రాబల్యం ఉన్న చోట) నేషనల్ గార్డ్ దళాలను మోహరించడం ప్రజాస్వా మ్య విలువలకు గొడ్డలిపెట్టుగా మారింది. హార్వర్డ్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల అభిప్రాయం ప్రకారం, అమెరికా ఇప్పుడు ఒక పూర్తి స్థాయి ప్రజాస్వామ్యం నుండి నియంతృత్వ పోకడలున్న వ్యవస్థ వైపు వేగంగా మారుతోంది. వలసదారుల విషయంలో కూడా ట్రంప్ కఠినమైన వైఖరిని అవలంబించారు.

2025లో సుమారు 2.6 మిలియన్ల మంది అక్రమ వలసదారులు దేశం విడిచి వెళ్ళేలా చర్యలు తీసుకున్నారు, ఇందులో 6 లక్షల మందిని బలవంతంగా బహిష్కరించగా, మిగిలిన వారు భయంతో స్వచ్ఛందంగా వెళ్ళిపోయారు. ముస్లిం మెజారిటీ మరియు ఇతర 39 దేశాల నుండి ప్రయాణాలపై ఆంక్షలు విధించడం, డకా వంటి మానవతా కార్యక్రమాలను రద్దు చేయడం ద్వారా ఆయన తన అనుసరణీయ వర్గాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతర్జాతీయంగా చూస్తే, డబ్ల్యూహెచ్ఓ, పారిస్ పర్యావరణ ఒప్పందం వంటి వాటి నుండి అమెరికాను తప్పించడం ద్వారా ప్రపంచ నాయకత్వాన్ని బలహీనపరిచారు. దేశం లోపల మరియు వెలుపల కేవలం తన స్వంత అజెండాను అమలు చేస్తూ, రాజ్యాంగ బద్ధమైన చెక్ అండ్ బ్యాలెన్స్ వ్యవస్థలను పక్కనబెట్టి ఒక అపరిమిత అధికారంగల పాలకుడిలా ట్రంప్ వ్యవహరిస్తున్నారు.

డొనాల్డ్ ట్రంప్ తన పాలనలో మొదటి ఏడాదిని పూర్తి చేసుకునే సమయానికి, ఆయన అధికారిక హోదా మరియు వ్యక్తిగత వ్యాపార సామ్రాజ్యం మధ్య ఉన్న అడ్డుగోడలు పూర్తిగా తొలగిపోయాయి. ఒకవైపు 10 శాతం నుండి 50 శాతం వరకు దిగుమతి సుంకాలు విధిస్తూ ప్రపంచ వాణిజ్య వ్యవస్థను కుదిపేయడం, మరోవైపు 225కు పైగా కార్యనిర్వాహక ఉత్తర్వులతో రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పిట్లోకి తీసుకోవడం ఆయన నిరంకుశ ధోరణిని స్పష్టం చేస్తోంది. దేశం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో ఆయన నికర విలువ 7.3 బిలియన్ డాలర్లకు పెరగడం, ఆయన కుటుంబం క్రిప్టోకరెన్సీ మరియు విదేశీ ఒప్పందాల ద్వారా కోట్లాది డాలర్లు ఆర్జించడం గమనార్హం. ప్రజాస్వామ్య విలువల కంటే వ్యక్తిగత లాభాలకే పెద్దపీట వేస్తూ, అమెరికా అధ్యక్ష పదవినే తన వ్యాపార ఎదుగుదలకు ఒక సాధనంగా మార్చుకున్న పాలకుడిగా ట్రంప్ చరిత్రలో నిలిచిపోతారు.

# 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' ఎందుకు ఇంత ప్రత్యేకం?



- భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య ఆర్థిక సంబంధాలు
- ఇంధన రంగంలో కూడా మరింత విస్తరించనున్న సహకారం
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా యూరోపియన్ నేతలు
- పర్యటనలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో భేటీకి అవకాశం
- భారీ ఆర్థిక బల దేశాలు చేతులు కలిపితే మారనున్న ప్రపంచ మార్కెట్ గమనం

తేజస్విని
హైదరాబాద్

భారతదేశం మరి యూరోపియన్ యూనియన్ మధ్య ఆర్థిక సంబంధాలలో ఒక సరికొత్త అధ్యాయం మొదలుకాబోతోంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇప్పుడు తుది దశకు చేరుకుందని, దీనిని ఆమె అన్ని ఒప్పందాలకు తల్లి వంటిది అని వర్ణించారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా యూరోపియన్ నేతలు** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవవేడుకలసందర్భంగా జనవరి 26న యూరో పియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా మరియు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య పెరుగుతున్న మైత్రికి నిదర్శనంగా నిలుస్తుంది. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, ఈ పర్యటనలో అత్యున్నత స్థాయి చర్చలు కూడా జరగనున్నాయి. జనవరి 25 నుండి ప్రారంభమయ్యే ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా ఈయూ నేతలు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్నారు. దీనివల్ల రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థల మధ్య దౌత్య సంబంధాలు మరింత బలపడతాయి. ముఖ్యంగా మారుతున్న ప్రపంచ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.పర్యటనలో అత్యంత కీలకమైన అంశం జనవరి 27న జరగనున్న 16వ ఇండియా–ఈయూ శిఖరాగ్ర సమావేశం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి ఈయూ నేతలు ఈ సమావేశానికి సహ–అధ్యక్షత వహించనున్నారు. ఈ సందర్భంగా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ : ఎందుకు ఇంత ప్రత్యేకం?** ఈ ఒప్పందాన్ని ఉర్సులా వాన్ డెర్ లేయన్ మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ అని పిలవడానికి బలమైన కారణాలు ఉన్నా యి. ఇది కేవలం రెండు ప్రాంతాల మధ్య జరిగే సాధారణ వ్యాపార ఒప్పందం కాదు. సుమారు 200 కోట్ల మంది ప్రజలకు ఒకే వాణిజ్య వేదికను కల్పించడం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా ఇది అవతరించబోతోంది.రెండవది, ఈ ఒప్పందం పరిధిలోకి వచ్చే దేశాల ఆర్థిక శక్తి ప్రపంచ మొత్తం ఉత్పత్తిలో దాదాపు నాలుగో వంతుకు సమానం. ఇంతటి భారీ ఆర్థిక బలం కలిగిన దేశాలు చేతులు కలిపితే, ప్రపంచ మార్కెట్ గమనం మారుతుంది. ఇది అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను ప్రభావితం చేయడమే కాకుండా, స్థిరమైన ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తుంది.మూడవదిగా, 2004 నుండి కొనసాగుతున్న ఇండియా–ఈయూ వ్యూహాత్మక భాగస్వామ్యం ఈ ఒప్పందంతో సరికొత్త శిఖరాలకు చేరుకుంటుంది. గతంలో అనేక ఆటంకాలు ఎదురైనప్పటికీ, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఇరు పక్షాలు కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయి. ఇది కేవలం వస్తువుల మార్పిడికి మాత్రమే పరిమితం కాకుండా, విజ్ఞాన మరియు సాంకేతిక పరిజ్ఞాన బదిలీకి కూడా వేదిక కానుంది.

**వాణిజ్యం–పెట్టుబడుల రంగంలో విప్లవం:** భారతీయ ఎగుమతులపై యూరప్ దేశాల్లో ప్రస్తుతం ఉన్న అనేక పన్నులు ఈ ఒప్పందం వల్ల తగ్గిపోతాయి. దీని వల్ల భారతీయ ఉత్పత్తులకు యూరప్ మార్కెట్లో విపరీతమైన పోటీ తత్వం పెరుగుతుంది. ముఖ్యంగా మన దేశం నుండి వెళ్లే వస్త్రాలు, తోలు వస్తువులు మరియు వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు భారీగా పెరిగి, విదేశీ మారక ద్రవ్యం దేశానికి సమకూరుతుంది.మరోవైపు, ఈ ఒప్పందం ద్వారా యూరప్ నుండి అత్యాధునిక సాంకేతికత మరియు భారీ పెట్టుబడులు భారత్‌కు తరలి వస్తాయి. యూరోపియన్ కంపెనీలు తమ తయారీ కేంద్రాలను భారత్‌లో ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. ఇది మన దేశంలోని మేక్ ఇన్ ఇండియా పథకానికి పెద్ద ఊతం ఇస్తుంది మరియు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తుంది. పెట్టుబడులతో పాటు, సేవల రంగంలో కూడా భారత్‌కు లబ్ధి చేకూరుతుంది. మన ఐటీ నిపుణులు మరియు ఇతర రంగాల నైపుణ్యం కలిగిన కార్మికులకు యూరోపియన్ దేశాల్లో సులభంగా ఉద్యోగ అవకాశాలు లభించేలా వీసా నిబంధనలు సడలించబడతాయి. దీనివల్ల రెండు ప్రాంతాల మధ్య మానవ వనరుల మార్పిడి సులభతరం అవుతుంది.

**రక్షణ – ఇంధన రంగాల్లో భాగస్వామ్యం:** గత ఏడాది కాలంలో రక్షణ రంగంలో యూరోపియన్ యూనియన్ అద్భుతమైన వృద్ధిని సాధించింది. అక్కడ అనేక రక్షణ సాంకేతిక అంకుర సంస్థలు బిలియన్ డాలర్ల విలువైన కంపెనీల హోదాను పొందాయి. ఈ ఒప్పందం ద్వారా అటువంటి అత్యాధునిక రక్షణ పరిజ్ఞానం భారత్‌కు అందుబాటులోకి వస్తుంది. రక్షణ పరికరాల ఉమ్మడి తయారీ మరియు పరిశోధన రంగాల్లో భారత్ మరియు యూరోపియన్ దేశాలు కలిసి పనిచేయనున్నాయి. దీనివల్ల రక్షణ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి మరియు ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇది జాతీయ భద్రత పరంగా కూడా అత్యంత కీలకమైన అంశం.ఇంధన రంగంలో కూడా సహకారం మరింత విస్తరించనుంది. సొంతంగా, నమ్మకమైన మరియు సరసమైన ఇంధనాన్ని అందించే లక్ష్యం వైపు యూరప్ అడుగులు వేస్తోంది. భారత్ కూడా పునరుత్పాదక ఇంధనంపై దృష్టి పెట్టిన నేపథ్యంలో, గ్రీన్ హైడ్రోజన్ మరియు సౌర శక్తి రంగాల్లో ఇరు పక్షాలకు గొప్ప సహకారం లభిస్తుంది. ఇది పర్యావరణ పరిరక్షణకు మరియు సుస్థిర అభివృది కి దోహదపడుతుంది.

**డిజిటల్ విప్లవం – డేటా భద్రతలో సహకారం** ఈ ఒప్పందంలో డిజిటల్ వాణిజ్యం ఒక ముఖ్యమైన భాగం కానుంది. యూరోపియన్ యూనియన్ ప్రపంచంలోనే అత్యంత కఠినమైన డేటా రక్షణ చట్టాలను కలిగి ఉంది. ఈ ఒప్పందం ద్వారా, భారతీయ ఐటీ కంపెనీలు యూరోపియన్ ప్రమాణాలకు అనుగుణంగా తమ సేవలను మెరుగుపరుచుకోవడానికి అవకాశం లభిస్తుంది, దీనివల్ల యూరప్ మార్కెట్‌లో భారతీయ సాఫ్ట్‌వేర్ సేవలపై నమ్మకం పెరుగుతుంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగంగా కృత్రిమ మేధస్సు , క్లౌడ్ కంప్యూటింగ్ మరియు సైబర్ భద్రత రంగాల్లో ఉమ్మడి పరిశోధనలు జరగనున్నాయి. ఇది భారతీయ స్టార్టప్‌లకు యూరోపియన్ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడటానికి అవసరమైన సాంకేతిక మద్దతును అందిస్తుంది. దీనివల్ల దేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయి.అంతేకాకుండా, సరిహద్దుల మధ్య డేటా బదిలీకి సంబంధించి ఒక స్పష్టమైన నిబంధనల మాలికను రూపొందిం చనున్నారు. ఇది ఇ–కామర్స్ రంగంలో ఉన్న అడ్డంకులను తొలగించి, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులన ఆన్‌లైన్ నేరుగా యూరోపియన్ వినియోగదారులకు విక్రయించడానికి మార్గం సుగమం చేస్తుంది. ఇది గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని చిన్న వ్యాపారులకు గొప్ప వరం.

**నిపుణుల రాకపోకలు – ఉపాధి అవకాశాలు:** భారతదేశం ఆశిస్తున్న అత్యంత కీలకమైన అంశం మొబిలిటీ ప్యాక్ట్.దీని ప్రకారం, భారతీయ నిపుణులు – ముఖ్యం గా ఇంజనీర్లు, వైద్యులు, నర్సులు మరియు అకౌంటెంట్లు యూరప్‌లో పని చేయడానికి అవసరమైన వీసా ప్రక్రియలు సులభతరం అవుతాయి. ఈయూలోని 27 దేశాల్లో భారతీయ ప్రతిభకు తలుపులు తెరుచుకోవడం వల్ల మేధోవలసకాకుండా, మేధో మార్పిడి జరుగుతుంది.భారతదేశంలో ఉన్న అధిక జనాభా మరియు యూరప్‌లో పెరుగుతున్న వృద్ధాప్య జనాభా కారణంగా అక్కడ నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉంది. ఈ ఒప్పందం ద్వారా భారత దేశం ఆ కొరతను తీర్చడమే కాకుండా, మన యువతకు అంతర్జాతీయ స్థాయి వేతనాలు మరియు పని అనుభవం దక్కేలా చేస్తుంది. ఇది దేశానికి వచ్చే విదేశీ నిధుల పెరుగుదలకు కూడా కారణమవుతుంది.దీనితో పాటు, విద్యారంగంలో కూడా సహకారం పెరుగుతుంది. భారతీయ విద్యార్థులు యూరోపియన్ విశ్వవిద్యాలయాలలో తక్కువ ఖర్చుతో ఉన్నత చదువులు చదవడానికి, మరియు అక్కడి పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేయడానికి ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు మరియు విద్యా మార్పిడి కార్యక్రమాలు అమలు చేయబడతాయి. ఇది మన దేశ విద్యా ప్రమాణాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది.

**పర్యావరణ పరిరక్షణ గ్రీన్ డీల్:** యూరోపియన్ యూనియన్ యొక్క గ్రీన్ డీల్ భారత్‌కు ఒక సవాలుగాను, అదే సమయంలో ఒక అవకాశంగాను ఉంది. ఈ ఒప్పందంలో భాగంగా, పర్యావరణ హితమైన ఉత్పత్తుల తయారీకి భారత్ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. దీనికోసం యూరప్ నుండి అత్యాధునిక గ్రీన్ టెక్నాలజీ భారత్‌కు బదిలీ చేయబడుతుంది, ఇది కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.కార్బన్ బార్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం వంటి పన్నుల విషయంలో భారతీయ ఎగుమతిదారులు నష్టపోకుండా ఉండేందుకు, ఈ ఒప్పందంలో ప్రత్యేక రాయితీలు లేదా వెసులుబాట్లు కల్పించే అవకాశం ఉంది. దీనివల్ల మన స్టీల్, అల్యూమినియం మరియు సిమెంట్ పరిశ్రమలు అంతర్జాతీయ పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూనే లాభదాయకంగా ఉండగలవు.చివరగా, ఇరు పక్షాలు కలిసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం పని చేస్తాయి. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి మరియు సముద్ర వనరుల సంరక్షణ కోసం ఉమ్మడి ప్రాజెక్టులను చేపడతాయి. ఇది కేవలం వాణిజ్య పరమైన లాభాలకే కాకుండా, రాబోయే తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించడానికి దోహదపడుతుంది.

**ఔషధ రంగం –ఆరోగ్య సంరక్షణలో నూతన ఒరవడి:** భారతదేశం ప్రపంచానికే ఔషధశాల (ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్) గా పేరుగాంచింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ జనరిక్ మందులకు యూరోపియన్ మార్కెట్లలో ఉన్న కఠినమైన నిబంధనలు సడలించబడతాయి. దీనివల్ల తక్కువ ధరకే నాణ్యమైన భారతీయ మందులు ఐరోపా ప్రజలకు అందుబాటులోకి వస్తాయి, ఇది మన దేశ ఫార్మా కంపెనీల ఆదాయాన్ని రెట్టింపు చేస్తుంది.ఔషధాల తయారీతో పాటు, వైద్య పరికరాల రంగంలో కూడా భారత్ మరియు ఐరోపా దేశాల మధ్య సహకారం పెరుగుతుంది. అత్యాధునిక రోబోటిక్ సర్జరీ పరికరాలు మరియు రోగ నిర్ధారణ యంత్రాలను భారత్‌లోనే తయారు చేసేందుకు ఐరోపా కంపెనీలు ముందుకు వస్తున్నాయి. దీనివల్ల భారతీయ రోగులకు అత్యాధునిక వైద్యం తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.ఆరోగ్య రంగంలో పరిశోధన మరియు అభివృద్ధి కోసం ఉమ్మడి నిధుల ఏర్పాటు కూడా ఈ ఒప్పందంలో భాగం కానుంది. కొత్త వ్యాధుల నివారణకు వ్యాక్సిన్ల తయారీలో మరియు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల పరిశోధనలో ఇరు దేశాల శాస్త్రవేత్తలు కలిసి పనిచేస్తారు. ఇది ప్రపంచ ఆరోగ్య భద్రతలో భారత్ మరియు ఐరోపా దేశాల పాత్రను మరింత కీలకం చేస్తుంది.

**వ్యవసాయం –ఆహార భద్రత:** వ్యవసాయ రంగంలో భారత్ మరియు ఐరోపా మధ్య ఉన్న అడ్డంకులను తొలగించడం ఈ ఒప్పందంలో ఒక సవాలుతో కూడిన అంశం. భారతీయ రైతులు పండించే మామిడి పండ్లు, బాస్మతీ బియ్యం మరియు మసాలా దినుసులకు యూరోపియన్ దేశాల్లో భౌగోళిక గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల మన రైతులకు అంతర్జాతీయ మార్కెట్లో గిట్టుబాటు ధర లభిస్తుంది.అదే సమయంలో, యూరోపియన్ దేశాల నుండి అత్యాధునిక వ్యవసాయ యంత్రాలు మరియు ఆహార శుద్ధి సాంకేతికత భారత్‌కు అందుబాటులోకి వస్తుంది. పంట కోతల తర్వాత జరిగే నష్టాలను తగ్గించడానికి మరియు ఆహార పదార్థాల నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా దేశ ఆహార భద్రతను నిర్ధారిస్తుంది.సేంద్రీయ వ్యవసాయం మరియు సుస్థిర పద్ధతుల్లో సాగు చేసే రైతులకు యూరోపియన్ మార్కెట్లలో ప్రత్యేక ప్రాధాన్యత లభించనుంది. దీనికోసం ప్రత్యేక ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను సులభతరం చేస్తారు. దీనివల్ల భారతీయ సేంద్రీయ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంటాయి.

**చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్:** ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ తమ సరఫరా గొలుసుల కోసం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, యూరోపియన్ యూనియన్ భారత్‌ను ఒక నమ్మకమైన మరియు సురక్షితమైన భాగస్వామిగా గుర్తిస్తోంది. ఈ ఒప్పందం కుదిరితే, ఐరోపా కంపెనీలు తమ తయారీ కేంద్రాలను చైనా నుండి భారత్‌కు మార్చడం వేగవంతం అవుతుంది.ముఖ్యంగా సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు టెలికాం పరికరాల తయారీలో భారత్ కీలక కేంద్రంగా మారనుంది. యూరోపియన్ సాంకేతిక పరిజ్ఞానం మరియు భారతీయ శ్రామిక శక్తి కలిస్తే, ప్రపంచ మార్కెట్లకు అవసరమైన వస్తువులను అత్యున్నత ప్రమాణాలతో భారత్‌లోనే తయారు చేయవచ్చు. ఇది మన దేశ ఎగుమతుల లోటును తగ్గించడమే కాకుండా, పారిశ్రామిక వృద్ధికి బాటలు వేస్తుంది.దీనితో పాటు, మౌలిక సదుపాయాల కల్పనలో కూడా ఐరోపా దేశాలు భారత్‌కు సహకరిస్తాయి. గ్రీన్ కారిడార్లు, స్మార్ట్ సిటీలు మరియు అత్యాధునిక రైల్వే నెట్‌వర్క్‌ల నిర్మాణంలో యూరోపియన్ పెట్టుబడులు మరియు ఇంజనీరింగ్ నైపుణ్యం తోడవుతాయి. ఇది దేశం అంతటా వేగవంతమైన రవాణా మరియు వాణిజ్యానికి వీలు కల్పిస్తుంది.

మొత్తం మీద చెప్పాలంటే, జనవరి 27న జరగబోయే ఈ చారిత్రాత్మక ఇండియా–ఈయూ శిఖరాగ్ర సమావేశం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక శక్తివంతమైన మలుపు కానుంది. అన్ని ఒప్పందాలకు తల్లి వంటిదిగా అభివర్ణించబడుతున్న ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా కేవలం సుంకాలు తగ్గడమే కాకుండా, రక్షణ, ఇంధనం, ఔషధ మరియు డిజిటల్ రంగాలలో సరికొత్త పెట్టుబడులకు తలుపులు తెరుచుకోనున్నాయి. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను ప్రపంచ సరఫరా వ్యవస్థలో అగ్రగామిగా నిలబెట్టడం నుంచి, మన దేశ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడం వరకు ఈ ఒప్పందం బహుముఖ ప్రయోజనాలను చేకూరుస్తుంది. రెండు దశాబ్దాల నిరీక్షణ తర్వాత సాకారం కాబోతున్న ఈ భాగస్వామ్యం, భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే కాకుండా, రాబోయే దశాబ్దాలలో ప్రపంచ ఆర్థిక క్రమాన్ని శాసించే స్థాయికి చేరుకోవడానికి బలమైన పునాది వేస్తుంది.

# పతంగి గల్లంతు.. కమలంపై హస్తం పంజా!

ఫిరోజ్ ఖాన్,
9640466464



ఆదిలాబాద్ నుంచి భైంసా దాకా ఇప్పుడు రాజకీయ సెగలు పెరుగుతున్నాయి. గత పదేళ్లుగా మునిసిపల్ పీఠాలపై ఆధిపత్యం చలాయించిన రాజకీయ జెండాలు ఇప్పుడు రెపరెపలాడటం మానేసి, ఆత్మరక్షణలో పడిన పరిస్థితి కనిపిస్తోంది. ఒకవైపు కాషాయ దళం తన రాజకీయ దూకుడును పెంచుతుంటే, మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ రంగప్రవేశంతో సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రత్యేక పాలనలో కొనసాగుతున్న మునిసిపాలిటీల్లో ఇప్పుడు ఎన్నికల యుద్ధ వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం ఓట్ల వేట మాత్రమే కాదు ఇది అస్తిత్వ పోరాటం. బీఆర్ఎస్ కోటలకు బీటలు వారుతుండగా, ఎంఐఎం పతంగి గాలిలో కలిసిపోయే సూచనలు కనిపిస్తున్నాయి.

**డాక్టర్ నరేష్ జాదవ్ మార్క్ పాలిటిక్స్:** ఆదిలాబాద్ పట్టణ రాజకీయాలు ఇప్పుడు ఒక అగ్నిపర్వతంలా మారాయి. 2014లో బీఆర్ఎస్ సుమారు 41 శాతం ఓట్లతో ఇక్కడ తిరుగులేని శక్తిగా ఉండేది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి బీజేపీ 36 శాతం పైగా ఓట్లతో తన ఉనికిని బలంగా చాటుకుంది. పాయల్ శంకర్ గెలుపుతో బీజేపీ ధీమాగా ఉన్నప్పటికీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నరేష్ జాదవ్ బాధ్యతలు స్వీకరించాక కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. రాజకీయ వర్గాల అంచనాల ప్రకారం, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ ఓటు శాతం 25 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పట్టణంలోని సివిల్ సొసైటీ "ప్రత్యేక పాలన" నుంచి విముక్తి కోరుతోంది. నరేష్ జాదవ్ తన చాణక్య వ్యూహాలతో బీఆర్ఎస్ కేడర్‌లో చీలిక తీసుకువచ్చి, ఆదిలాబాద్ గడ్డపై హస్తం జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

**మహేశ్వర్ రెడ్డి కోటలో మారుతున్న సమీకరణాలు:** నిర్మల్ మునిసిపాలిటీ ఒకప్పుడు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి రాజకీయ ప్రభావానికి కేంద్రంగా ఉండేది. అయితే 2023లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీజేపీ తరపున సుమారు 54 శాతం ఓట్లతో విజయం సాధించి రాజకీయ గాలిని తనవైపు తిప్పుకున్నారు. ప్రస్తుతం నిర్మల్ పట్టణంలో కొనసాగుతున్న ప్రత్యేక పాలనపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్‌కు చెందిన దాదాపు 30 శాతం ఓటు బ్యాంకు ఇప్పుడు ఏ వైపు మొగ్గుతుందన్నదే కీలక అంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ప్రచారంతో నిర్మల్‌ను తనవైపు తిప్పుకునే ప్రయత్నాల్లో ఉంది. బీజేపీ తన పట్టును నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం సామాజిక సమీకరణాలతో కమలం కోటలో చీలిక తెచ్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇక్కడ పోరు ఇప్పుడు నేరుగా హస్తం కమలం మధ్యనే సాగనుంది.

**పతంగి దారం కట్ భైంసా రాజకీయాలు:** భైంసా మునిసిపాలిటీలో గతంలో ఎంఐఎం ఏకపక్షంగా గెలుస్తూ వచ్చినప్పటికీ, మధ్యకాలంలో బీజేపీ పాలన కొనసాగడం ఇక్కడి రాజకీయ వైవిధ్యానికి నిదర్శనంగా నిలిచింది. 2020 ఎన్నికల్లో ఎంఐఎం సుమారు 42 శాతం ఓట్లు సాధించగా, బీజేపీ 38 శాతం ఓట్లతో మునిసిపల్ పీఠాన్ని దక్కించుకుంది. అయితే ప్రస్తుతం మైనారిటీ ఓటర్లలో అభివృద్ధి కేంద్రంగా ఉన్న రాజకీయ ఆలోచన బలపడుతున్నట్లు కనిపిస్తోంది. భావోద్వేగ రాజకీయాలకు పరిమితమైన పార్టీలు ప్రభావం కోల్పోతున్నాయన్న అభిప్రాయం క్షేత్రస్థాయిలో వినిపిస్తోంది. భైంసాలో మతపరమైన ధ్రువీకరణను అడ్డుకుంటూ, సెక్యులర్ ఓట్లు కాంగ్రెస్ వైపు మళ్లుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. దీనివల్ల ఎంఐఎం ప్రభావం తగ్గడమే కాకుండా, బీజేపీకి లభించే ఏకపక్ష ఓట్లలోనూ చీలిక వస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**మారుతున్న ఓట్ల సమీకరణాలు:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకప్పుడు సుమారు 44 శాతం ఆధిపత్యం చలాయించిన బీఆర్ఎస్ గ్రాఫ్ ఇప్పుడు 20 శాతం లోపుకు తగ్గినట్లు రాజకీయ అంచనాలు సూచిస్తున్నాయి. ఈ ఓట్ల బదలాయింపే రాబోయే మునిసిపల్ ఫలితాలను నిర్ణయించే కీలక అంశంగా మారుతోంది. బీజేపీ పట్టణ ప్రాంతాల్లో తన ఓటు బ్యాంకును 35 శాతం స్థాయిలో నిలబెట్టుకున్నప్పటికీ, కాంగ్రెస్ మాత్రం అనూహ్యంగా 15 శాతం నుంచి 40 శాతం వరకు ఎదుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆదిలాబాద్‌లో నరేష్ జాదవ్ ప్రభావం, నిర్మల్ మరియు భైంసాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతోంది. మైనారిటీ ఓట్లు ఎంఐఎం నుంచి చీలి కాంగ్రెస్ వైపు రావడం, బీసీ, ఎస్సీ వర్గాల మద్దతు పెరగడం మునిసిపల్ రాజకీయాలను పూర్తిగా తారుమారు చేసే అవకాశాలు ఉన్నాయని అంచనా.

# పుర పీఠం.. సర్వేల వ్యూహం!

(వెంక గారి భూమయ్య 9848559863)

రాష్ట్ర రాజకీయ యవనికపై మరో కీలక ఘట్టానికి తెర లేచింది. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్ ఎన్నికల కోలాహలం ముగిసిందో లేదో, అప్పుడే పట్టణ ప్రాంతాల్లో పుర పోరుకు నగారా మోగింది. ఫిబ్రవరి మొదటి వారంలో మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. తాజాగా 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇది కేవలం స్థానిక సంస్థల ఎన్నిక మాత్రమే కాదు; అధికార కాంగ్రెస్‌కు ఇదొక ప్రజాభిప్రాయ సేకరణ అయితే, ప్రతిపక్ష బీఆర్ఎస్ మరియు బీజేపీలకు ఇది తమ ఉనికిని చాటుకునే పోరాటం. గత కొంతకాలంగా రాష్ట్రంలోని మెజారిటీ మున్సిపాలిటీలు ప్రజా ప్రతినిధులు లేక, ప్రత్యేక అధికారుల పాలనలో మగ్గిపోతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో నియమించిన పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తర్వాత సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం పట్టణ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో, రేవంత్ ప్రభుత్వం వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించి, కేంద్రం నుంచి అందాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను రాబట్టి పట్టణాలను అభివృద్ధి పథంలో నడిపించాలని భావిస్తోంది. ఇప్పటికే 52.42 లక్షల మంది ఓటర్లతో కూడిన తుది జాబితా సిద్ధమైంది. గ్రీన్ సిగ్నల్ రాగానే ప్రక్రియ వేగవంతం కానుంది.

**రిజర్వేషన్ల లెక్కలు – సామాజిక సమీకరణాలు**ప్రభుత్వం ప్రకటించిన తాజా రిజర్వేషన్ల ప్రకారం, పట్టణ స్థానిక సంస్థల్లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు. 121 మున్సిపాలిటీల్లో బీసీలకు 38 స్థానాలు (31.4%), ఎస్సీలకు 17, ఎస్టీలకు 5 స్థానాలు కేటాయించారు. మిగిలిన 61 స్థానాల్లో 31 మహిళలకు (జనరల్), 30 జనరల్ విభాగాలకు కేటాయించారు. అలాగే 10 ప్రధాన కార్పొరేషన్లలో మేయర్ పదవుల విషయంలో.. ఎస్సీ, ఎస్టీలకు ఒక్కొక్కటి, బీసీలకు 3 స్థానాలు దక్కాయి. విశేషమేమిటంటే, రిజర్వేషన్లలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ 4 మేయర్ స్థానాలను వారికి కేటాయించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయడం ఈ ఎన్నికల ప్రత్యేకత. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో ఆశావహుల జాబితాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. తమకు అనుకూలమైన వార్డులు రిజర్వ్ అవ్వని నేతలు ఇప్పుడు తమ కుటుంబ సభ్యులను లేదా అనుచరులను రంగంలోకి దించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**వైజ్ఞానిక సర్వేలు – గెలుపు గుర్రాల వేట :** మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడూ ఆర్థికంగా, సామాజికంగా భారీ ఎత్తుగడలతో కూడుకున్నవి. అందుకే ఈసారి పార్టీలు కేవలం గత విధేయతకే పరిమితం కాకుండా, అభ్యర్థి యొక్క విన్-బిలిటీ (గెలిచే అవకాశం)ను ప్రధానంగా చూస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ప్రైవేట్ ఏజెన్సీలతో క్షేత్రస్థాయి సర్వేలు చేయిస్తోంది. ఏ వార్డులో ఏ సామాజిక వర్గం బలంగా ఉంది, ఏ నాయకుడికి ప్రజల్లో ఆదరణ ఉందో తెలుసుకోవడమే ఈ సర్వేల ముఖ్య ఉద్దేశం. అదే సమయంలో బీఆర్ఎస్ కూడా ప్రతి వార్డులోనూ తనకున్న పాత క్యాడర్ ని బలోపేతం చేసుకుంటూ, కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వడం ద్వారా ప్రజల్లో ఉన్న అసహనాన్ని అధిగమించాలని చూస్తోంది. అభ్యర్థుల ఎంపికలో ఆర్థిక బలం, సామాజిక సమీకరణాలు ప్రధాన భూమిక పోషించనున్నాయి. ముఖ్యమంత్రి మంత్రులకు, ఎమ్మెల్యేలకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు.

**రెబల్స్ బెడద – పార్టీలకు శిరోవేదన :** రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ల కోసం ఆశావహుల సందడి మొదలైంది. అయితే గెలిచే వారికే టికెట్లు అని ప్రభుత్వం కరాఖండిగా చెబుతుండటంతో, చాలా మంది సీనియర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో సొంత పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన రెబల్స్ వల్ల నష్టం వాటిల్లిన ఉదాహరణలు ఉన్నాయి. ఈసారి అటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లా ఇన్-చార్జ్ మంత్రులకు ముఖ్యమంత్రి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. అసమ్మతి నాయకులను బుజ్జగించడం, ఒకవేళ వారు తిరుగుబాటు చేస్తే వారిపై తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే పార్టీలు ఒక అవగాహనకు వచ్చాయి. అయినప్పటికీ, తమకు అన్యాయం జరిగిందని భావించే నేతలు స్వతంత్రులుగా బరిలోకి దిగితే ఓట్ల చీలిక ఎవరికి లాభం చేకూరుస్తుందన్నది ఇప్పుడు ప్రధాన చర్చ.

**పట్టణ ఓటరు – అభివృద్ధి వర్సెస్ సంక్షేమం:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు, పట్టణ ప్రాంతాల్లో అమలు తీరు ఈ ఎన్నికల్లో చర్చనీయాంశం కానున్నాయి. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సరఫరా, కొత్తగా ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులు ఓటర్ల తీర్పును ప్రభావితం చేస్తాయి. ఇటు బీఆర్ఎస్ కూడా గత తొమ్మిదిన్నరేళ్లలో తాము చేసిన పట్టణ అభివృద్ధిని, ఫ్లై ఓవర్లు, ఐటీ కారిడార్ల విస్తరణను గుర్తు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. పట్టణ ఓటరు నాడి ఎప్పుడూ విభిన్నంగా ఉంటుంది. మహిళా ఓటర్లు పురుషుల కంటే అధికంగా ఉండటంతో (మహిళలు: 26.80 లక్షలు, పురుషులు: 25.62 లక్షలు), పథకాల లబ్ధి పొందిన మహిళా ఓటర్లే గెలుపోటములను శాసించే అవకాశం ఉంది.

**రాజకీయ ప్రకంపనలు ఖాయం! :** చివరగా, రాబోయే మున్సిపల్ ఎన్నికలు ఎటు తిరిగి ఎటు వెళ్తాయో అర్థం కాని ఒక అనిశ్చిత పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొంది. పార్టీల సర్వేలు ఒక నాయకుడికి అనుకూలంగా ఫలితాలు చూపిస్తుంటే, క్షేత్రస్థాయిలో ప్రజలు మాత్రం మా సమస్యలు ఎవరు తీరిస్తే వారికే ఓటు అని స్పష్టం చేస్తున్నారు. గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్న అధిష్ఠానాలకు, టికెట్ ఆశిస్తున్న రెబల్స్ భయం నిద్ర లేకుండా చేస్తోంది. మంత్రులు తమ అనుచరులను గెలిపించుకోవాలని పావులు కదుపుతుంటే, ముఖ్యమంత్రి మాత్రం సర్వేల ఆధారంగానే బి-ఫారమ్ లు ఇస్తానని సంకేతాలిస్తున్నారు.




# భారత్‌పై పటిష్టమైన అజెండా అమలుకు సిద్ధం

● భారత్ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేసిన ఈయూ ● ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు వెల్లడి



న్యూఢిల్లీ : భారత్‌తో ఒక సమగ్ర ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉందని యూరోపియన్ యూనియన్ తెలిపింది. ఈయూ బృందం భారత్ పర్యటన సమయంలో ఈ ఒప్పందం కుదిరే అవకాశముందని ఈయూ విదేశాంగ, భద్రతా విధానాల ప్రతినిధి కాజా కల్లాస్ తెలిపారు. ఈమేరకు యూరోపియన్ పార్లమెంట్లో మాట్లాడిన ఆమె మాట్లాడారు. భారత్- ఈయూ మధ్య 16వ శిఖరాగ్ర సమావేశం దిల్లీలో జరగనుంది. రిపబ్లిక్ డేకు ప్రత్యేక ఆహ్వానితులుగా యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లియన్ వస్తున్నారు. ఈ పర్యటనలోనే భారత్--ఈయూ వ్యూహాత్మక అజెండాను ఆమోదించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాజా కల్లాస్ చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.'భారత్‌తో పటిష్టమైన నూతన వాణిజ్య అజెండాను అమలు చేయడానికి యూరప్ సిద్ధంగా ఉంది. ఈరోజు ఇండియాతో కొత్త భద్రతా రక్షణ భాగస్వామ్య ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఈయూ అంగీకరించింది. ఈ ఒప్పందం ద్వారా సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధం, సైబర్ రక్షణ వంటి రంగాల్లో ఇరు వర్గాల సహకారం మరింత విస్తరిస్తుంది. వచ్చే వారం దిల్లీలో జరిగే ఈయూ- ఇండియా సమ్మిట్ సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి ఎదురు చూస్తున్నా' అని కాజా కల్లాస్ పేర్కొన్నారు.

ప్రపంచ జీడీపీలో 25శాతం: యూరోపియన్ కమిషన్ చీఫ్ భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లియన్ కూడా స్పందించారు. భారత్-ఈయూ మధ్య కుదిరే వాణిజ్య డీల్ చివరి దశలో ఉందని, దీన్ని కొందరు అన్ని ఒప్పందాలకు తల్లిగా అభివర్ణిస్తున్నారని ఇటీవల ఆమె పేర్కొన్నారు. తద్వారా ఈ ఒప్పందంపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించిన వాండెర్ లియన్ గురువారం దావోస్ వేదికగా మరిన్ని కీలక కామెంట్స్ చేశారు. ఈ ఒప్పందం ద్వారా 2 బిలియన్ జనాభా గల మార్కెట్ ఏర్పడుతుందని చెప్పుకొచ్చారు. ఈ డీల్ విలువ ప్రపంచ జీడీపీలో 25శాతం ఉంటుందని ఆమె వివరించారు. "ఒప్పందానికి సంబంధించి ఇంకా చేయాల్సిన పని మిగిలి ఉంది. మేం ఒక చారిత్రక వాణిజ్య ఒప్పందానికి అంచున ఉన్నాం. ఈ ఒప్పందం 2 బిలియన్ జనాభా కలిగిన మార్కెట్లను సృష్టిస్తుంది. ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు 25శాతానికి సమానం. ఇక వచ్చే వారంలో భారత్ పర్యటకును వెళ్తున్నా. వాణిజ్య ఒప్పందంపై చేస్తున్న ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు యూరప్-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు, సహకారం బలోపేతం చేయడమే నా పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా భాగస్వామ్య దేశాలతో వ్యాపారం చేయటడానికి ఈయూ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయి" - యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాండెర్ లియన్ అన్నారు

27న తేదీన భారత్-ఈయూ సదస్సు

జనవరి 25 - 27 వరకు మూడు రోజుల భారత్ పర్యటనకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లియన్ వస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా జనవరి 27న జరిగే 16వ భారత్-ఈయూ సమ్మిట్లో పాల్గొంటారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో వీరు ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చర్చలు జరపనున్నారు.

2004 నుంచి భారత్-ఈయూ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు భారత్- ఈయూ మధ్య 15 సదస్సులు జరిగాయి. చివరి సదస్సు 2020 జులై 15న వర్చువల్గా జరిగింది. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య ఈ మెగా ఎఫ్టీఏ కుదిరితే అది ప్రపంచంలోనే అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల్లో ఒకటిగా నిలవనుంది. దాదాపు 17 ఏళ్ల క్రితమే ఈ ఒప్పందం కోసం ఇరు పక్షాలూ చర్చలు మొదలుపెట్టాయి. ఇందులో పలు అంశాల్లో భిన్నాభిప్రాయాల కారణంగా 2013లో సంప్రదింపులు నిలిచిపోయాయి. 2022 జూన్లో వాటిని తిరిగి ప్రారంభించారు. కార్లు, వైన్, వ్యవసాయోత్పత్తులపై సుంకాలు తగ్గించాలంటూ భారత్ను ఈయూ కోరడంతో చర్చలు ముందుకు సాగలేదు. తాజాగా పర్యటనలో ఈ మెగా ఒప్పందం కుదురుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# బడ్జెట్ 2026 కౌంట్‌డౌన్

● ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వ బడ్జెట్
● 8వ పే కమిషన్ అమలు కోసం నిధుల సర్దుబాటు
● రక్షణ రంగానికి 20 శాతం అదనపు కేటాయింపులు
● ఆదాయపు పన్ను స్లాబుల్లో మార్పులపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ




న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థ గమనాన్ని నిర్దేశించే కేంద్ర బడ్జెట్ 2026-27 సమయం దగ్గరపడుతోంది. ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి ఆమె రికార్డు సృష్టించబోతున్నారు. ఈసారి బడ్జెట్లో ముఖ్యంగా రక్షణ రంగం, ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, పన్ను చెల్లింపుదారుల అంచనాలపై ప్రధానంగా చర్చ జరుగుతోంది.

రక్షణ రంగానికి పెద్దపీట : రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ బడ్జెట్లో కేటాయింపులు 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యుద్ధ యంత్రాలు, నౌకాదళ ఆధునీకరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనుంది.

8వ పే కమిషన్: నిధుల సర్దుబాటు ఎలా?

కోట్లాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఆశగా ఎదురుచూస్తున్న 8వ పే కమిషన్ అంశం ఈ బడ్జెట్లో కీలకం కానుంది. 7వ పే కమిషన్ గడువు ముగియనుండటంతో, కొత్త కమిషన్ ఏర్పాటుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడం ఆర్థిక మంత్రికి సవాలుగా మారింది. వ్యయ నియంత్రణ ద్వారా ఈ నిధులను సర్దుబాటు చేసే అవకాశం ఉంది.

మధ్యతరగతి పన్ను ఊరట లభించేనా?

గత బడ్జెట్లో రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపు ఇవ్వడం ద్వారా మధ్యతరగతికి ప్రభుత్వం పెద్ద ఊరటనిచ్చింది. ఈ ఏడాది కూడా స్టాండర్డ్ డిడక్షన్ను ప్రస్తుతం ఉన్న రూ.75,000 నుండి రూ.1 లక్షకు పెంచవచ్చని అంచనా. అలాగే, దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని ఇన్వెస్టర్లు కోరుతున్నారు. ఆదాయపు పన్ను స్లాబులను మరింత తగ్గించి, ప్రజల చేతిలో ఖర్చు చేయడానికి ఎక్కువ నగదు ఉండేలా చూడాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

మౌలిక సదుపాయాలు : ప్రాంతీయ అనుసంధాన పథకం కింద మరిన్ని కొత్త విమానాశ్రయాల ఏర్పాటు. ఎరువుల సబ్సిడీ, గ్రీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం ప్రత్యేక ప్యాకేజీలు. ఎలక్ట్రానిక్స్ తయారీని ప్రోత్సహించేలా పీఎల్? (రూ×) పథకాల విస్తరణ లాంటి మౌలిక సదుపాయాల కల్పనపై ఈ బడ్జెట్లో కీలక కేటాయింపులు ఉండే అవకాశం ఉంది.

7.4 శాతం వృద్ధి రేటు

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, టారిఫ్ యుద్ధాల మధ్య భారత్ 7.4 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుంది. అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ నిర్మలమ్మ ఎలాంటి వరాలు కురిపిస్తారో చూడాలి.

# ఎర్రకోట ఉగ్రదాడి కేసులో ఉరిశిక్ష

● ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ● ఉరిశిక్షను పునఃపరిశీలించాలని కోరుతూ లష్కర్-ఈ-తోయిబా ఉగ్రవాది పిటిషన్ ● విచారణకు అంగీకరించిన అత్యున్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎర్రకోట ఉగ్రదాడి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ కేసులో ముగ్గురు ఆర్మీ జవాన్ల హత్యకు పాల్పడ్డ లష్కర్-ఈ-తోయిబా ఉగ్రవాది మొహమ్మద్ ఆరిఫ్కు విధించిన ఉరిశిక్షపై సుప్రీంకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. తనకు విధించిన శిక్షను పునఃపరిశీలించాలని కోరుతూ ఆరిఫ్ దాఖలు చేసిన క్యూరేటివ్ పిటిషన్ను విచారించేందుకు అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది.

దిల్లీ ప్రభుత్వం స్పందించాలంటూ ఆదేశాలు : సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ఆ పిటిషన్ను విచారించింది. ఆ ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ జేకే మహేశ్వరి కూడా సభ్యులుగా ఉన్నారు. ఆరిఫ్ తరఫు న్యాయవాది చేసిన వాదనలు, గత తీర్పుల నేపథ్యంలో కేసును మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని కోర్టు భావించింది. దీంతో పిటిషన్పై దిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ స్పందించాలని ఆదేశించింది.

**అసలు ఏం జరిగిందంటే?**

రెడ్ ఫోర్ట్ దాడి కేసు దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 2000 డిసెంబర్ 22 రాత్రి ఢిల్లీలోని చారిత్రక రెడ్ ఫోర్ట్ ప్రాంగణంలో భారత సైన్యానికి చెందిన 7 రాజపుతానా రైఫిల్స్ యూనిట్ స్థావరంపై ఉగ్రవాదులు దాడి చేశారు. చీకటి వేళ లోపలికి చొరబడి కాల్పులు జరిపారు. ఈ దాడిలో ముగ్గురు ఆర్మీ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశ భద్రతపై తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించిన మొహమ్మద్ ఆరిఫ్ అలియాస్ అష్ఫాక్ను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. సుదీర్ఘ విచారణ అనంతరం 2005 అక్టోబర్లో ట్రయల్ కోర్టు ఆరిఫ్కు ఉరిశిక్ష విధించింది. ఈ తీర్పును ఢిల్లీ హైకోర్టు 2007 సెప్టెంబర్లో సమర్థించింది. అనంతరం ఆరిఫ్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, 2011 ఆగస్టులో అత్యున్నత న్యాయస్థానం కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఉరిశిక్షను ఖరారు చేసింది.

చివరి మార్గంగా క్యూరేటివ్ పిటిషన్

ఆరిఫ్కు న్యాయపరంగా ఉన్న సాధారణ మార్గాలు ముగిశాయి. తరువాత ఆయన సమీక్ష పిటిషన్ దాఖలు చేయగా, దాన్ని కూడా సుప్రీంకోర్టు 2022 నవంబర్ 3న తిరస్కరించింది. ఈ నేపథ్యంలో చివరి మార్గంగా ఆయన 'క్యూరేటివ్ పిటిషన్'ను దాఖలు చేశారు. క్యూరేటివ్ పిటిషన్ అనేది సుప్రీంకోర్టు తీర్పుపై చివరి దశలో వేసే పిటిషన్. అప్పీల్, రివ్యూ రెండూ తిరస్కరణకు గురైన తర్వాత మాత్రమే ఈ మార్గం అందుబాటులో ఉంటుంది.గురువారం (జనవరి 22, 2026) ఈ పిటిషన్ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం, దీనిపై స్పందన తెలియజేయాలని దిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ విచారణలో ఆరిఫ్ తరఫు న్యాయవాది, ఉరిశిక్షకు సంబంధించి ఇటీవల వచ్చిన కొన్ని కీలక తీర్పులను ప్రస్తావించారు. ఈ తీర్పుల నేపథ్యంలో తన క్లయింట్కు న్యాయం జరగలేదని, శిక్షను పునఃపరిశీలించాలని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని అంది. ఈ పిటిషన్పై పూర్తి స్థాయి విచారణ జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని కోర్టు స్పష్టం చేసింది.అంతకుముందు, మహ్మద్ ఆరిఫ్ పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 2024,మే 09న తిరస్కరించారు. సుప్రీంకోర్టు అతనికి విధించిన మరణశిక్షను ధ్రువీకరించిన తరువాత, అతను దాఖలు చేసిన ఈ పిటిషన్ను రాష్ట్రపతి తిరస్కరించడం ద్వారా అతని పిటిషన్లపై అంతిమ నిర్ణయం తీసుకున్నారు.

# వెనక్కి తగ్గిన ట్రంప్

● ఐరోపా దేశాలపై సుంకాలు ఉండవని ప్రకటన ● గ్రీన్ లాండ్‌కు మద్దతిచ్చే ఈయూ దేశాలపై సుంకాల విషయంలో వెనక్కి తగ్గిన ట్రంప్ ● ఫిబ్రవరి 1 నుంచి టారిఫ్‌లు అమలుచేస్తామన్న హెచ్చరికను ఉపసంహరించుకున్న ట్రంప్



వాషింగ్టన్ : గ్రీన్లాండ్ను అమెరికాకు అప్పగించే విషయంలో యూరోపియన్ దేశాలతో కొద్ది రోజులుగా సాగుతున్న తీవ్ర ఉద్రిక్తతలకు తాత్కాలికంగా తెరపడింది. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో జరిపిన చర్చలు సఫలం కావడంతో, యూరోపియన్ దేశాలపై ఫిబ్రవరి 1 నుంచి విధించాలనుకున్న సుంకాల విషయంలో వెనక్కి తగ్గుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తన ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించారు. స్విట్జర్లాండ్లోని దావోస్లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా ట్రంప్, నాటో చీఫ్ మార్క్ రుట్టే మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఈ మేరకు ఒక ఒప్పందం కుదిరింది. ఈ సమావేశం తర్వాత ట్రంప్ ఈ మేరకు వెల్లడించారు.గ్రీన్లాండ్, మొత్తం ఆర్కిటిక్ ప్రాంతానికి సంబంధించి ఒక ఫ్రేమ్వర్క్పై నాటోతో ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల అమెరికాకే కాకుండా, అన్ని నాటో సభ్య దేశాలకు మేలు జరుగుతుందని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పేర్కొన్నారు. యూరప్ దేశాలపై ఆర్థిక ఒత్తిడి తీసుకురావడం కంటే, నాటో ద్వారా ఒక మధ్యేమార్గ పరిష్కారం వైపు అడుగులు వేయడానికి ట్రంప్ సుముఖత వ్యక్తం చేశారు."నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో సమావేశం ఫలప్రదంగా జరిగింది. మేము గ్రీన్లాండ్తో పాటు మొత్తం ఆర్కిటిక్ ప్రాంతానికి సంబంధించి ఒక భవిష్యత్తు ఒప్పంద ప్రణాళికను రూపొందించాం. ఈ మేరకు ఇద్దరి మధ్య అవగాహన కుదిరింది. ఈ ఒప్పందం పూర్తయితే అమెరికా, నాటో సభ్య దేశాలకు మంచి జరుగుతుంది. ఈ ఒప్పందం కుదరడం వల్ల ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రావాల్సిన సుంకాలను నేను విధించడం లేదు. గ్రీన్లాండ్కు సంబంధించిన 'గోల్డెన్ డోమ్' గురించి మరిన్ని చర్చలు జరుగుతున్నాయి. చర్చలు పురోగమించే కొద్దీ మరిన్ని వివరాలు అందుబాటులోకి వస్తాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఇతర ప్రతినిధులు ఈ చర్చల్లో పాల్గొంటారు. వారు నేరుగా నాకు నివేదిస్తారు"

డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు : డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్లాండ్ ద్వీపాన్ని అమెరికాకు విక్రయించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. దీనిని డెన్మార్క్ సహా ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ వంటి ఎనిమిది దేశాలు వ్యతిరేకించాయి. దీంతో కోపోద్రిక్తుడైన ట్రంప్ ఆయా దేశాల ఉత్పత్తులపై ఫిబ్రవరి 1 నుంచి 10శాతం సుంకాలు విధిస్తానని బెదిరించారు. జూన్ నాటికి ఈ సుంకాలను 25% పెంచుతానని హెచ్చరించారు. త్రజాగా కుదిరిన ఫ్రేమ్ వర్క్తో ఈ సుంకాల విధింపు ఇక ఉండబోదు.

అమెరికా ఆర్థికంగా బలపడితే, ప్రపంచం ఎదుగుతుంది: ట్రంప్ స్విట్జర్లాండ్లోని దావోస్ వేదికపై ట్రంప్ చేసిన ప్రసంగంలో గ్రీన్లాండ్పై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా జాతీయ భద్రతకు అలాగే, అంతర్జాతీయ భద్రతకు గ్రీన్లాండ్ అత్యంత కీలకమన్నారు. నాటో సభ్యదేశాలు అమెరికా నియంత్రణకు అంగీకరిస్తే మేం చాలా కృతజ్ఞులం అవుతామన్నారు. దావోస్లో సుమారు 70 నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో ట్రంప్ యూరోపియన్ దేశాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అమెరికా ఆర్థికంగా వేగంగా ముందుకు వెళ్తుంటే, యూరోప్ సరైన దిశలో వెళ్లడం లేదన్నారు. టారిఫ్లు, పర్యావరణ విధానాలు, వలస విధానాలు వంటి అంశాలపై నాటో మిత్రదేశాలను తీవ్రంగా తప్పుబట్టారు. గ్రీన్లాండ్, డెన్మార్క్ ప్రజలపై తనకు గౌరవం ఉందని చెబుతూనే, ఈ భూభాగాన్ని రక్షించగల శక్తి అమెరికాకే ఉంది అని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికా ఆర్థికంగా బలపడితే, ప్రపంచం మొత్తం ఆర్థికంగా ఎదుగుతుందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.మొత్తంగా, గ్రీన్లాండ్ అంశం ప్రస్తుతం అమెరికా--యూరోప్ మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కేంద్రబిందువుగా మారింది.

అయితే టారిఫ్ బెదిరింపులను ఉపసంహరించుకోవడం ద్వారా ట్రంప్ తాత్కాలికంగా ఉద్రిక్తతలను తగ్గించినప్పటికీ, గ్రీన్లాండ్పై అమెరికా ఆశలు మాత్రం ఆయన వదులుకోలదేని స్పష్టమవుతోంది.

# కర్ణాటకలోనూ 'గవర్నర్' సీన్ రిపీట్

● ప్రసంగంలో రెండు లైన్లు చదివి గహ్లోత్ వాకౌట్
● కర్ణాటకలో బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక పరిణామం
● వీబీ జీ రామ్ జీ బిల్లుకు సంబంధించిన ప్రస్తావనలపై గవర్నర్ అభ్యంతరం



బెంగళూరు : తమిళనాడు, కేరళ మాదిరిగానే కర్ణాటకలో కూడా సీన్ రిపీట్ అయింది. ఆ రాష్ట్ర అసెంబ్లీలో గురువారం హైడ్రామా నెలకొంది. బడ్జెట్ సమావేశాలు సందర్భంగా శాసనసభకు వచ్చిన కర్ణాటక గవర్నర్ థావర్చంద్ గెహ్లోత్ ప్రారంభ ప్రసంగంలోని కొన్ని భాగాలను చదివేందుకు నిరాకరించారు. కర్ణాటక ప్రభుత్వం రూపొందించిన ప్రసంగంలో ప్రతిపాదిత వీబీ జీ రామ్ జీ బిల్లుకు సంబంధించిన ప్రస్తావనలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ప్రసంగం ప్రభుత్వ ప్రచారంతో సమానమని వాదించారు. ఆ తర్వాత శాసనసభ నుంచి గవర్నర్ థావర్చంద్ గెహ్లోట్ వెళ్లిపోయారు. గవర్నర్ లేచి అసెంబ్లీ నుంచి బయటకు వెళ్తుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేస్తూ ఆయనను చుట్టుముట్టడానికి ప్రయత్నించారు. సభలో గందరగోళం, నిరసనల మధ్య మార్షల్స్ జోక్యం చేసుకుని గెహ్లోత్ను బయటకు తీసుకెళ్లారు.

# గాజా శాంతి మండలి ఆరంభం

ప్రారంభించిన ట్రంప్.. సభ్యదేశంగా పాక్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజా శాంతి మండలిని ప్రారంభించారు దావోస్లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో దీనిని అధికారికంగా ప్రకటించారు. "ప్రతిఒక్కరు ఈ మండలిలో భాగం కావాలని కోరుతున్నాను. ఐరాసతో సహా అందరితో కలిసి పనిచేస్తాను" అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. మండలి సభ్య దేశాల్లో పాకిస్థాన్ ఉండటం గమనార్హం. గాజా పునర్నిర్మాణాన్ని, పాలనను పర్యవేక్షించడం కోసం కొన్నిరోజుల క్రితం అధ్యక్షుడు దీని ఏర్పాటు గురించి ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్. ఆ హోదాలో ఆయన కొంత మంది సభ్యులను మాత్రమే నియమిస్తారని తొలుత అంతా భావించారు. కానీ ఇప్పటివరకు ఆయన 50 మందికిపైగా దేశాధినేతలకు ఆహ్వానాలు పంపారు. ఇందులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్పింగ్ సహా పలు దేశాల అధినేతలు ఉన్నారు. ఐరాస స్థానంలో ట్రంప్ ఈ గాజా శాంతి మండలిని తీసుకువస్తున్నారనే చర్చ నడుస్తోంది. ""ఐరాస ఎంతో చేయాల్సి ఉందన్నది నా భావన. అలా చేసుంటే ఈ శాంతి మండలి అవసరమే ఉండేది కాదు" అని ఆయన చేసిన వ్యాఖ్యలతో ఇది గాజాకు పరిమితమైన మండలి కాదన్న విషయం స్పష్టమవుతోంది. ఇందులో శాశ్వత సభ్యత్వం పొందాలనుకునే దేశం ఒక బిలియన్ డాలర్లు (రూ.9వేల కోట్లకు పైగానే) చెల్లించాల్సి ఉంటుంది.

**హమాస్కు వార్నింగ్..**

గాజా శాంతి మండలికి సంబంధించి ట్రంప్ ఆధ్వర్యంలో పలువురు నేతలు సంతకాలు చేశారు. వారిలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు.. మిలిటెంట్ గ్రూప్ హమాస్కు వార్నింగ్ ఇచ్చారు. "వారు ఆయుధాలు విడనాడేందుకు అంగీకరించకపోతే.. వారి అస్తిత్వానికే నష్టం" అని హెచ్చరించారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ట్రంప్ కుదిర్చిన 20 సూత్రాల కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగానే దీనిని ఏర్పాటు చేశారు.

# హిమాలయాల్లో కనిపించని మంచు

● జనవరిలోనే ఇలాంటి పరిస్థితి వాతావరణ మార్పుల ఎఫెక్టేనా?
● జనవరి మూడో వారంలోనే మంచు లేకుండా కనిపిస్తున్న హిమాలయ శిఖరాలు
● మందాకిని సహా అనేక నదుల జన్మస్థానంలో నీటి కొరత సంకేతాలు
● రైతులకు నష్టం, ఆపిల్ దిగుబడులు తగ్గింపు, మేత మైదానాలు ఎండిపోవడం



న్యూఢిల్లీ : సాధారణంగా జనవరి నెల అంటే హిమాలయ ప్రాంతాలు తెల్లటి మంచుతో కనిపిస్తాయి. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. జనవరి మూడో వారంలోనే చాలా ప్రాంతాల్లో మంచు జాడే కనిపించడం లేదు. ఎత్తైన కొండలు కూడా బోసిపోయినట్లుగా దర్శనమిస్తున్నాయి. ఇది సాధారణ వాతావరణ మార్పు కాదు. వాతావరణ మార్పుల ప్రభావానికి ఇది స్పష్టమైన ఉదాహరణగా నిపుణులు చెబుతున్నారు.కేదార్ లోయలో ప్రవహించే మందాకిని నది సహా అనేక నదులకు జన్మస్థానమైన ఈ పర్వత ప్రాంతం జీవ వైవిధ్యానికి, కోట్లాది మందికి జీవనాధారంగా ఉంది. ఇక్కడ పడే మంచే వేసవిలో కరిగి నదులకు నీటిని అందిస్తుంది. కానీ ఈ ఏడాది పశ్చిమ హిమాలయాల నుంచి మధ్య హిమాలయాల వరకూ మంచు కురిసిన పరిమాణం చాలా తక్కువగా నమోదైంది. సాధారణంగా మంచుతో కప్పబడే ప్రాంతాలు ఇప్పుడు ఎండిపోయి కనిపిస్తున్నాయి.

ప్రధాన కారణమేమిటంటే?

శాస్త్రవేత్తల మాటల్లో చెప్పాలంటే, గ్లోబల్ వార్మింగ్ ప్రభావం ఈ పరిస్థితికి ప్రధాన కారణం. గత కొన్ని దశాబ్దాలుగా హిమాలయ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇక్కడ ఉష్ణోగ్రత పెరుగుదల ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉష్ణోగ్రత కొద్దిగా పెరిగినా మంచు పడే ప్రాంతాల్లో ఇప్పుడు వర్షం పడుతోంది. దీని ప్రభావం నేరుగా గ్లేషియర్లు, హిమనదులపై పడుతోంది.చాలా చిన్న గ్లేషియర్లు ఇప్పటికే కుదించుకుపోయాయి. కొన్ని పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదంలో ఉన్నాయి. దీనివల్ల మందాకిని వంటి నదుల్లో నీటి మట్టాలు తగ్గుతున్నాయి. భవిష్యత్తులో వేసవిలో నీటి కొరత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది కేవలం పర్వత ప్రాంతాల సమస్య మాత్రమే కాదు. హిమాలయాల నుంచి వచ్చే నదులపై ఆధారపడే ఉత్తర భారతంలోని కోట్లాది మందికి ఇది పెద్ద ముప్పుగా మారనుంది.

**స్థానికులపై ప్రభావం** : ఈ మార్పుల ప్రభావం ఇప్పటికే స్థానికులపై పడుతోంది. ఆపిల్, ఆలూ వంటి పంటల దిగుబడి తగ్గుతోంది. పశువులకు మేత దొరికే మైదానాలు ఎండిపోతున్నాయి. శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయ జీవన విధానాలు క్రమంగా కూలిపోతున్నాయి. కేదార్ లోయ దిగువ ప్రాంతాల్లో సరైన వర్షాలు లేక రైతుల పంటలు పూర్తిగా నష్టపోతున్నాయి. పర్యాటక రంగం కూడా తీవ్రంగా దెబ్బతింటోంది. ఒకప్పుడు మంచు చూడటానికి జనవరిలోనే వేలాది మంది వచ్చే దేవరియాతాల్, తుంగనాథ్ లోయ, కార్తిక స్వామి వంటి ప్రాంతాలు ఈసారి ఖాళీగా కనిపిస్తున్నాయి. మంచు లేకపోవడంతో పర్యాటకులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. దీంతో హోటళ్లు, గైడ్లు, వాహనదారులు, చిన్న వ్యాపారులు ఆదాయాన్ని కోల్పోతున్నారు.అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే? ఈ మార్పులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటి పరిస్థితి కొనసాగితే రాబోయే కొన్ని దశాబ్దాల్లో హిమాలయాల చాలా ప్రాంతాలు శాశ్వతంగా మంచు లేని ప్రాంతాలుగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనికి సహజ కారణాలకన్నా మనుషుల చర్యలే ఎక్కువ కారణమని వారు స్పష్టం చేస్తున్నారు. పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలు, అడవుల విచ్చలవిడి నరుకుడు, కొండల్లో అవివేకమైన నిర్మాణాలు, రోడ్ల విస్తరణ, సొరంగాల తవ్వకాలు ప్రకృతి సమతుల్యతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ప్రకృతి వనరుల అతి వినియోగం వల్లే ఇదే విషయంపై ప్రొఫెసర్ కవితా భట్ట శైలపుత్రి మాట్లాడుతూ, మనిషి ప్రకృతిలో భాగమే అయినప్పటికీ తనను ప్రకృతికి యజమానిగా భావించడం ప్రమాదకరమని అన్నారు.ఒకప్పుడు మంచు చూడటానికి జనవరిలోనే వేలాది మంది వచ్చే దేవరియాతాల్, తుంగనాథ్ లోయ, కార్తిక స్వామి వంటి ప్రాంతాలు ఈసారి ఖాళీగా కనిపిస్తున్నాయి. మంచు లేకపోవడంతో పర్యాటకులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. దీంతో హోటళ్లు, గైడ్లు, వాహనదారులు, చిన్న వ్యాపారులు ఆదాయాన్ని కోల్పోతున్నారు. ప్రకృతి వనరుల అతి వినియోగం, కాలుష్యం, పర్వత ప్రాంతాల్లో పాలిథిన్ వినియోగం, ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల్లో వినియోగించే పేలుడు పదార్థాలు కూడా వాతావరణ మార్పుకు కారణమవుతున్నాయని తెలిపారు. జనవరిలోనే మంచు లేని హిమాలయాలు సాధారణ వార్త కాదు. ఇది రాబోయే భవిష్యత్తుకు గట్టి హెచ్చరిక. ఇప్పుడైనా ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తం కాకపోతే రాబోయే తరాలు హిమాలయాలను ప్రత్యక్షంగా చూడలేని పరిస్థితి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఝార్ఖండ్‌లో భారీ ఎన్కౌంటర్

● 10 మంది మావోయిస్టులు మృతి ● భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు

ఝార్ఖండ్ : ఝార్ఖండ్లో సారండా అడవుల్లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మంది మావోలు మృతి చెందినట్లుగా తెలుస్తోంది. ఎన్కౌంటర్లో సీనియర్ మావోయిస్టు కమాండర్ హతమైనట్లు సమాచారం. ఇంకా ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ పూర్తి అయిన తర్వాతే వివరాలను వెల్లడిస్తామని చెప్పారు.చైబాసాలోని కిరీబురు పోలీస్టేషన్ పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఈ ఎన్కౌంటర్ జరిగింది. సారండా అటవీ ప్రాంతంలో సీఆర్పీఎఫ్, భద్రతా దళాలు కలిసి మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఆపరేషన్లో భాగంగా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. ఈ క్రమంలో మావోలు కాల్పులు జరిపారు. వెంటనే ప్రతిస్పందించిన భద్రతా బలగాలు మావోలపై భీకర కాల్పులతో విరుచుకుపడ్డారు. ఈ ఘటనల్లో నక్సలైట్లకు భారీగానే నష్టం కలిగిందని పోలీసులు తెలిపారు. ఎన్కౌంటర్లో సీనియర్ మావోయిస్టు కమాండర్ హతమైనట్లు తెలిసింది. అతనిపై రూ.50 లక్షల రూపాయల రివార్డు ఉందని సమాచారం.గురువారం ఉదయం నుంచి భద్రతా బలగాలు, మావోల మధ్య కాల్పులు జరిగినట్లు కొల్హాన్ డీఐజీ అనురంజన్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని మరిన్ని వివరాలను ఆపరేషన్ పూర్తి అయిన తర్వాత వెల్లడిస్తామని చెప్పారు. దట్టమైన అడవుల్లో నక్సైట్లు దాక్కుని ఉన్నారని తెలిపారు. వారిని మోహరించినట్లు చెప్పారు.

# సినిమా



## మన శంకర వరప్రసాద్ గారు
# చిత్ర బృందానికి పవర్‌స్టార్ శుభాకాంక్షలు

మన శంకర వరప్రసాద్ గారుతో మరోసారి సరి కొత్త రికార్డులు నెలకొల్పారు మెగాస్టార్ చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రం, సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్ర పోషించడం విశేషం. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి. మెగా బ్లాక్‌బస్టర్ విజ యాన్ని సాధించిన సందర్భంగా మెగాస్టార్ చిరం జీవికి, అలాగే మన శంకర వరప్రసాద్ గారు చిత్ర యూనిట్ మొత్తానికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన అనిల్ రావిపూడి గారికి ప్రత్యేక అభినందనలు. సంక్రాంతికి మరో ఘన విజ యాన్ని అందించిన ఆయన ప్రతిభ ప్రశంసనీ యమైనది. అలాగే మెగా స్టార్ చిరంజీవి గారు, విక్టరీ వెంకటేష్ గారు ఒకే తెరపై కలిసి కనిపించడం ప్రేక్షకులకు నిజంగా అపూర్వ ఆనందాన్ని కలిగించింది. ఈ చిత్రం సాధిం చిన అద్భుత విజయం పట్ల సినీ పరిశ్రమ నుంచి అభినం దనలు వెల్లవెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ శుభాకాంక్షలు తెలపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

---

## తెలుగువారి గుండెల్లో
# చిరస్థాయిగా గొల్ల రామవ్వ



తాళ్ళూరి రామేశ్వరి టైటిల్ పాత్ర పోషించిన గొల్ల రామవ్వ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని... ఈ చిత్ర ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో పాల్గొన్న ముఖ్య అతిధులు పేర్కొన్నారు. స్వర్గీయ భారత ప్రధాని పి.వి.నరసింహారావు రాసిన తెలంగాణ సాయుధ పోరాటగాథకు దృశ్య రూపంగా ముళ్లపూడి వరా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రోమాంఛిత వీర గాథను... సుచేత డ్రీమ్ వర్క్స్ ప్రొడక్షన్ - వర్మ డ్రీమ్ క్రియేషన్స్ పతాకాలపై... రామ్ విశ్వాస్ హనూర్కర్ - రాఘవేంద్రవర్మ (బుజ్జి) సంయుక్తంగా నిర్మించారు. యువ ప్రతిభాశాలి అజహర్ షేక్ ఈ చిత్రానికి కార్యనిర్వాహక నిర్మాతగా కీలక బాధ్యతలు నిర్వహించడంతోపాటు... సాహిత్యం సమకూర్చడం విశేషం. ఇంతకుముందు ఈటీవీ విన్ కోసం మౌనమే నీ భాష చిత్రాన్ని నిర్మించి, వీక్షకుల నుంచి విశేష ఆదరణ పొందిన టీమ్ నుంచి వస్తున్న గొల్ల రామవ్వ ఈనెల 25 (జనవరి 25) నుంచి ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు సీతామాలక్ష్మి తాళ్ళూరి రామేశ్వరి టైటిల్ పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ వేడుకలో పి.వి.నరసింహారావు తనయులు పి.వి.ప్రభాకరరావు, తనయ - బారాస ఎమ్.ఎల్.సి. శ్రీమతి సురభి వాణీదేవి, ప్రముఖ గీత రచయితలు కాసర్ల శ్యామ్, మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, రజాకార్ దర్శకులు యాటా సత్యనారాయణ, సీనియర్ దర్శకులు ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

---

మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం మెగా బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

## చిరంజీవి గారితో వర్క్ చేయడం
# మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్

డైరెక్టర్ అనిల్ రావిపూడి


అనిల్ రావిపూడి

**పవన్ కళ్యాణ్ గారు చిత్రాన్ని అభినందించారు.. ఎలా అనిపించింది?**
కళ్యాణ్ గారు అభినందించడం చాలా ఆనందాన్నిచ్చింది. అలాగే ఇండస్ట్రీలో డైరెక్టర్స్, హీరోస్ చాలామంది పర్సనల్ గా ఫోన్ చేశారు, మెసేజ్లు పెట్టారు. ఈ సక్సెస్ ని మాతో పాటు ఇండస్ట్రీ సెలబ్రేట్ చేసుకోవడం చాలా హ్యాపీనెస్ ఇచ్చింది.

**ఈ సినిమాలో చిరంజీవి గారు యంగ్ స్లీక్ లుక్ లో కనిపించారు కదా.. మీరు క్యారెక్టర్ చెప్పినప్పుడే ఇలా అనుకున్నారా?**
ఈ సినిమా కోసం ఆయనకి ఫస్ట్ ఫోటో షూట్ చేయగానే లుక్ చూసి స్టన్నింగ్ గా అనిపించింది. ఈ లుక్కు చాలా వావ్ ఫ్యాక్టర్ల ఉండబోతుందనిపించింది. ఈ లుక్కు సినిమా అంతా ఉంటే ఆడియన్స్ ఈ లుక్ కి ఫిదా అయిపోతారు అనిపించింది. ఆయన లుక్కు, స్క్రిప్ట్, టైమింగ్, బాడీ లాంగ్వేజు అన్నీ కుదిరాయి, వింటేజ్ చిరంజీవి గారిని చూసి అందరూ మెస్మరైజ్ అయ్యారు. వింటేజ్ మెగాస్టార్ ని చూపించే అవకాశం నాకు ఇచ్చినందుకు చిరంజీవి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చిరంజీవి గారికి నేచురల్ గా ఒక టైమింగ్ ఉంటుంది. అలాంటి కథతో ఆయన ప్రజెంట్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుందని అనిపించింది.

**చిరంజీవి గారిని వెంకటేష్ గారిని ఒకే సినిమాతో తీసుకొచ్చారు కదా.. ఆ ఒత్తిడి మీద ఉండేదా?**
చిరంజీవి గారు వెంకటేష్ గారు కలిసి కనిపించబోతున్నారంటే కచ్చితంగా చాలా అంచనాలు ఉంటాయి. అందరికీ నచ్చేలా ప్రజెంట్ చేయడం కూడా పెద్ద టాస్క్. అయితే చిరంజీవి గారు వెంకటేష్ గారి మధ్య ఉన్న నేచురల్ ఫ్రెండ్షిప్ వల్ల నా వర్క్ ఈజీ అయింది. థియేటర్స్ లో చిరంజీవి గారు వెంకటేష్ గారి సీన్స్ చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. చిరంజీవి గారితో పనిచేయడం మైండ్ బ్లోయింగ్ ఎక్స్పీరియన్స్. నేను ఆ ఇద్దరు స్టార్స్ ని చూస్తూ పెరిగాను. వాళ్ళని డైరెక్ట్ చేయడం ఒక డ్రీమ్. వాళ్లని ఇమిటేట్ చేస్తూ డాన్స్ చేయడం అనేది మెమరబుల్ ఎక్స్పీరియన్స్. ఇలాంటి అవకాశం వచ్చినప్పుడు ఆ ఇద్దరితో కలిసి డాన్స్ చేయాలని ఫిక్స్ అయిపోయాను. చిరంజీవి గారు నన్ను ఎంతో ప్రోత్సహించారు. బెల్ట్ స్టెప్ ని పర్ఫెక్ట్ గా చేయమని ఎంకరేజ్ చేశారు. ఆ సీక్వెన్స్ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**ఇందులో ప్రతి సీక్వెన్స్ అద్భుతంగా వర్కౌట్ అయింది కదా.. రైటింగ్ రైటింగ్ ప్రాసెస్ ఎలా సాగింది?**
శంకర్ వరప్రసాద్ క్యారెక్టర్ జర్నీ చూపిద్దాం అనుకున్నాను. సినిమా వన్ మ్యాన్ షోలా అనిపిస్తుంది. ప్రతి సీను ఆయన చుట్టూ చుట్టూతనే వెళ్ళాం. నేను ఏ స్క్రీన్ ప్లే అయితే రాసుకున్నాను దాని ప్రకారం చేయడం జరిగింది. అయితే శశిరేఖ లవ్ ట్రాక్ మాత్రం ముందు స్క్రిప్ట్ లో మధ్యలో వస్తే బాగుంటుంది అనుకున్నాను. కానీ స్క్రీన్ ప్లే ప్రకారం అది బిగినింగ్ వస్తేనే ఇంకా కనెక్టింగ్ గా ఉంటుందని దాన్ని ముందుకు తీసుకురావడం జరిగింది.

**మందు కొట్టే సీన్ చాలా వైరల్ అయింది కదా.. దాని గురించి చెప్పండి?**
చిరంజీవి గారి ప్రతి సినిమాలో అలాంటి ఒక పెక్యులర్ సీక్వెన్స్ ఉంటుంది. మందు సీన్స్ లో ఆయన చేసే మ్యానరిజమ్స్ చాలా డిఫరెంట్ గా ఉంటాయి. ఆ సీక్వెన్స్ వెంకటేష్ గారికి ఆయనకి మధ్య ఉండే కనెక్షన్ ని కూడా రివిల్ చేస్తుంది. అది థియేటర్లో అద్భుతంగా పేలింది. ఇప్పుడు అందరు సరదాగా రీల్స్ చేస్తున్నారు. అయితే సినిమాలో ఏదో సరదాకి చేస్తాం. పిల్లలు మాత్రం ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని కోరుతున్నాను.

**చిరంజీవి గారికి కథ చేయడంలో చాలా కష్టం ఉంటుంది కదా.. ఆయనకి ఈ కథ చేసినప్పుడు మీ ప్రిపరేషన్ ఏమిటి?**
చిరంజీవి గారితో కచ్చితంగా సినిమా చేయాలనే కాన్ఫిడెన్స్ తో ఎక్స్ట్రా ఎఫర్ట్ పెట్టి ఈ కథని సిద్ధం చేశాను. చిరంజీవి గారిని నాకు నచ్చినట్టు చూపించాలనే తపన ఏమో కానీ రైటింగ్ అంతా చాలా స్మూత్ గా వెళ్ళింది. మేము అనుకున్నవన్నీ చక్కగా కుదిరాయి. ఈ కాన్ఫిడెన్స్ ఇచ్చింది కూడా చిరంజీవి గారే. నా కెరీర్ లో చాలా ఫాస్ట్ గా రాసిన స్క్రిప్ట్ ఇది. ఇలాంటి పాత్రలు ఆయనకి కొట్టినపిండి. ఆయన టైమింగ్ అద్భుతంగా ఉంటుంది. ఇలాంటి కామెడీ సీన్స్ చేస్తున్నప్పుడు ఇంకా అద్భుతంగా ఉంటుంది.

**నయనతార గారు స్పెషల్ గా మీ సినిమా కోసం ప్రమోషన్ చేశారు.. అది ఎలా కుదిరింది?**
ఈ సినిమా కథ తనకు చాలా నచ్చింది. అలాగే నా వర్కింగ్ స్టైల్ కూడా నచ్చింది .బహుశా నేను ఇలాగే చేస్తానేమో అని చాలా పాజిటివ్ గా తీసుకుని ప్రమోషన్స్ లో కూడా భాగమవడం జరిగింది. రిలీజ్ నయనతార గారితో మాట్లాడాను. ఇంత పెద్ద సక్సెస్ అయినందుకు తను చాలా ఆనందంగా ఉన్నారు.

---

## ప్రేమ కథతో ఎంట్రీ ఇస్తున్న
# యామిని ఈఆర్



ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ యామినీ ఈఆర్ ను హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నారు టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రతన్ రిషి. ఆయన గతంలో రూపొందించిన ఉత్తర, ఆర్టిస్ట్ మూవీస్ మంచి ఫిలింమేకర్ గా పేరు తీసుకొచ్చాయి. ప్రస్తుతం తన మూడో చిత్రంగా హీరోయిన్ సెంట్రిక్ మూవీ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో కాళకేయ ప్రభాకర్, అజయ్ ఘోష్ విలన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీలో ఎంతో స్పెషల్ గా, ఇంట్రెస్టింగ్ గా ఉండే హీరోయిన్ తండ్రి పాత్ర కోసం 90 హీరోల్లో ఒకరిని సంప్రదిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఈ సిస్టమ్, సొసైటీలో జరిగే ప్రేమ కథతో మూవీ రూపొందుతున్నట్లు పోస్టర్ ద్వారా వెల్లడైంది. పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 14న టైటిల్ అనౌన్స్ చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. టెక్నికల్ టీమ్ ను త్వరలోప్రకటించనున్నారు.

---

## వాస్తవ సంఘటనల ఆధారంగా
# పేట రౌడీ



హీరో చంటి చిత్రం పేట రౌడీగా తెరకెక్కుతుంది. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. వీకే క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్2గా మాక్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని కళ్యాణి కర్తనాధ నిర్మిస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మాస్ లవ్ ఎంటర్‌టైనర్‌పై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. హీరో చంటి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన స్పెషల్ బర్త్‌డే పోస్టర్‌ను ఆనంద్ గ్రూప్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఎల్. ఆనంద్ కుమార్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ఫైట్ సీక్వెన్స్ షూటింగ్ పూర్తయ్యిందని, త్వరలోనే మూవీ గ్లింప్స్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి అదనపు స్క్రీన్‌ప్లే కేవీర్ అందించగా, మాటలుపాటలు భాష్యశ్రీ రాశారు.

---

## వరుణ్ సందేశ్
# హలో ఇట్స్ మీ




ప్రభుత్వ జూనియర్ కళాశాల చిత్రంతో హీరోయిన్ గా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న షగ్నశ్రీ వేణున్ దర్శకురాలిగా మారి రూపొందిస్తున్న సినిమా హలో ఇట్స్ మీ. ఈ సినిమాలో వరుణ్ సందేశ్ హీరోగా నటిస్తున్నారు. షగ్నశ్రీ హీరోయిన్ గా నటిస్తోంది. దర్శన్ మదమంచి మరో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్ 2 ఎస్ సినిమాస్, శ్వాస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై వీఎస్ కే సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ - నా రీసెంట్ ప్రాజెక్ట్ నయనం అందరి ఆదరణ పొందుతోంది. ఇటీవల వరుసగా థ్రిల్లర్స్ చేస్తూ వస్తున్నాను. అలాంటి టైమ్ లో హలో ఇట్స్ మీతో ఒక మంచి ఫ్యామిలీ, లవ్ మూవీ చేస్తున్నాను. ఇది క్లీన్ ఫ్యామిలీ మూవీ. యువతీ యువకులు ఒకరినొకరు అపార్థం చేసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనేది షగ్న బ్యూటిఫుల్ గా ఈమూవీలో చూపించింది. ఆమె స్టోరీ నెక్స్ట్ లెవెల్ లో చెప్పింది. అప్పుడే డైరెక్టర్ గా ఆమెను నమ్మాను. షగ్న తప్పకుండా మంచి సినిమా చేస్తుందని బిలీవ్ చేశాను. నా రీసెంట్ ప్రాజెక్ట్ నయనం కూడా లేడీ డైరెక్టర్ స్వాతి చేశారు. నాకు హిట్ ఇచ్చారు.

---

## విజయ్ దేవరకొండ చేతుల మీదుగా
# హ్యాపీ రాజ్



ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించి సినీ వర్గాల్లో చర్చల్లో నిలుస్తున్న చిత్రం 'హ్యాపీ రాజ్'. తాజాగా ఈ చిత్ర యూనిట్ అధికారిక ప్రోమో విడుదల చేసింది. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ చేతుల మీదుగా విడుదలైన తెలుగు ప్రోమో.. సినిమా స్టోరీ ఎలా ఉండబోతోందో చెప్పకనే చెప్పేసింది. డిఫరెంట్ స్టైల్ మేకింగ్ తో విడుదలైన కొద్ది సమయంలోనే సోషల్ మీడియా వేదికలో ఈ వీడియో వైరల్ అయింది. జయవర్ధన్ నిర్మిస్తున్న ఈ చిత్రం, బియాండ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా రూపొందుతోంది. ఈ చిత్రానికి మారియా ఎలాంచెజియన్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ప్రోమోలో కనిపించే ప్రతి ఫ్రేమ్ కూడా వైవిధ్యంతో కూడి ఉండి ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో జీవీ ప్రకాశ్ కుమార్ టైటిల్ పాత్రలో నటిస్తున్నారు.

---

# బరాబర్ ప్రేమిస్తాతో విక్టరీ కొట్టబోతున్నాం



యాటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా వస్తున్న కొత్త చిత్రం 'బరాబర్ ప్రేమిస్తా'. సంపత్ రుద్ర దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘన ముఖర్జీ హీరోయిన్‌గా నటించారు. అర్జున్ మహీ (ఇష్టంగా ఫేమ్) ప్రతినాయకుడిగా నటించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ ఈవెంట్ హైదరాబాద్‌లోని బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ కాలేజీస్‌లో నిర్వహించారు.

స్టూడెంట్‌తో డాన్సులు చేసిన హీరో హీరోయిన్.. ఆపై ఫిబ్రవరి 6న సినిమా రిలీజ్ డేట్ అని ప్రక టించి అందరిలో జోష్ నింపారు.

హీరో చంద్రహాస్ మాట్లాడుతూ .. మా సినిమా ప్రమోషన్స్ ఈ కాలేజీ నుంచే స్టార్ట్ చేస్తు న్నాం. మీ అందరినీ చూస్తుంటే చాలా ఎనర్జీ వచ్చేస్తోంది. ఫిబ్రవరి 6న బారాబర్ ప్రేమి స్తా సినిమాతో విక్టరీ కొట్టబోతున్నాం అని నమ్మకంగా చెబుతున్నా. అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయండి అని తెలిపారు.

---

# శ్రీ చిదంబరంలోని వెళ్లేదారిలో పాట



శ్రీమతి. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా వినయ్ రత్నం తెరకెక్కించిన చిత్రం 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన 'శ్రీ చిదంబరం' చిత్రం నుంచి ఇటీవల టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన గురించి తెలిసిందే. ఈ చిత్రంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి గారు ఆలపించిన వెళ్లేదారిలో అనే ఓ బ్యూటిఫుల్ పాటను విడుదల చేశారు. సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్.కీరవాణి అభినందనలతో.. ఆయన సినిమాకు బెస్ట్ విషెస్ చెబుతూ పాటను విడుదల చేశారు. చందు రవి సంగీతం అందించిన ఈ పాటకు చంద్రశేఖర్ సాహిత్యాన్ని సమాకూర్చారు. ఈ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్ అందరి హృదయాలను హత్తుకుంటున్నాయి. ముఖ్యంగా కీరవాణి గారి గాత్రం ఈ పాటకు ప్రాణం పోసింది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ కీరవాణి గారు ఈ పాటలను ఆలపించడం ఎంతో సంతోషంగా ఉంది. ఆయన గాత్రంతో ఆ పాట ఎంతో గొప్పగా మారింది. సినిమా విషయానికొస్తే... ఇదొక అందమైన ప్రేమ కథా, వింటేజ్ విలేజ్ డ్రామాలో పూర్తి కొత్తదనం నిండి ఉంటుంది. ప్రతి పాత్ర, ప్రతి విజువల్ ఎంతో సహజంగా ఉంటుంది.ఇక ఇందులో హీరోకి ఉన్న అసలు పేరు కాకుండా.. ఊరంతా కూడా చిదంబరం అని ఎందుకు పిలుస్తుంటారు.. మరి అలా ఎందుకు పిలుస్తారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044



HAPPY BIRTHDAY
BOSS
తెలుగుదేశం పార్టీ వారధి
కార్యకర్తల సంక్షేమ సారధికి
జన్మదిన శుభాకాంక్షలు
మీ...
తక్కెళ్ళపాటి రమేష్
NRI - TDP